గురువారం 27 జూన్ 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

18వ లోక్‌సభ స్పీకర్‌గా
ఓం బిర్లా ఎన్నిక
12

నేడు రామోజీ
సంస్మరణ సభ
11

## ఐదేళ్ల వైసీపీ పాలనలో
# ఎన్నో కష్టాలు పడ్డారు



- మీ అభిమానం ముందు వారి ప్రభుత్వ కుట్రలు పని చేయలేదు
- పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి పదవులిచ్చే బాధ్యత నాది
- కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటన

2

### కుప్పం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

- [illegible]
- [illegible]
- [illegible]
- [illegible]

2



## ఎట్టకేలకు
# పిన్నెల్లి అరెస్ట్

- ముందస్తు బెయిల్ పిటిషన్లు కొట్టేసిన హైకోర్టు
- వెంటనే అదుపులోకి తీసుకున్న పోలీసులు
- [illegible]



## పిన్నెల్లి పాపం పండింది

- అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమాల దోపిడీ
- దాడులు, హత్యలు, మానభంగాలకు నిలయంగా మాచర్ల
- పిన్నెల్లి మాఫియా చేతిలో 8 మంది హతం
- 79 మందిపై దాడులు
- రెండు వేల కోట్ల రూపాయలు దోపిడీ

10




[illegible]

## ఉపాధ్యాయ బదిలీల్లో
# రాజకీయ జోక్యం ఉండొద్దు!

- [illegible]
- [illegible]
- [illegible]



- పూర్తి కథనం 3లో

## జగన్‌కు ప్రతిపక్ష నేత హోదా వచ్చే అవకాశం లేదు

- ఆ హోదా రావాలంటే మరో పదేళ్లు పడుతుందని మంత్రి పయ్యావుల వ్యంగ్యం
- ఆయన వైసీపీ ఫ్లోర్ లీడర్ మాత్రమే
- [illegible]
- ఇప్పటికైనా ప్రజల గురించి ఆలోచించాలని సూచన



- పూర్తి కథనం 5లో

### స్వర్ణాంధ్ర కార్పొరేషన్ నిధులు ఎటు మళ్లించారు?

[illegible]

9

### [illegible]

- [illegible]
- [illegible]

6

## అధైర్యపడొద్దు...
# అండగా ఉంటా!

- 'ప్రజాదర్బార్'కు తరలివచ్చిన ప్రజలకు లోకేష్ భరోసా
- సమస్యలు పరిష్కరించేందుకు [illegible]



- పూర్తి కథనం 5లో

### రెండు రోజుల్లో
## పెంచిన పింఛన్ల పంపిణీ పూర్తికావాలి

[illegible]

4

## ప్రజలకు ముఖం చూపలేక జగన్‌రెడ్డి కుయుక్తులు

[illegible]

3

[illegible]

చైతన్యరథం

# కుప్పం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక



కుప్పం(చైతన్యరథం): పేదరిక నిర్మూలనకు కుప్పం నియోజకవర్గం నుండే శ్రీకారం చుట్టబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం కోసం వేసే తొలి అడుగు కుప్పం నుంచే మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. కుప్పం అతిథి గృహంలో చిత్తూరు జిల్లా, నియోజకవర్గ అధికారులతో బుధవారం సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.కుప్పం సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. సమీక్షలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... పేదరికం లేని గ్రామం... పేదరికం లేని మండలం... పేదరికం లేని నియోజకవర్గంగా ముందు కుప్పాన్ని తయారు చేస్తామన్నారు. దీని కోసం ఒక ప్రణాళికతో అధికారులు పనిచేయాలన్నారు. సింపుల్ గవర్నమెంట్... ఎఫెక్టివ్ గవర్నెన్స్ తన విధానమని అధికారులకు తెలియజేశారు. గత అడ్మినిస్ట్రేషన్‌కు... ఇప్పటికీ చాలా వ్యత్యాసం ఉండబోతోందని సీఎం అన్నారు. అధికారులు ఫిజికల్... వర్చ్యువల్ పని విధానాలకు సిద్ధపడాలన్నారు.బలవంతపు జనసమీకరణతో పెద్దపెద్ద మీటింగ్‌లు, భారీ కాన్వాయ్‌లతో సైరన్ల మోతతో హంగామాలు తమ ప్రభుత్వంలో ఉండవని చెప్పారు. సాయంత్రం 6 గంటల తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు కూడా ఇప్పటికే చెప్పానన్నారు. అధికారుల కూడా ఫాస్ట్‌గా రియాక్ట్ అవ్వాలి... ఎఫెక్టివ్‌గా కార్యక్రమాలు ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.

- సింపుల్ గవర్నమెంట్... ఎఫెక్టివ్ గవర్నెన్స్ నా విధానం
- అధికారులు ఫిజికల్... వర్చ్యువల్ పని విధానాలకు సిద్ధపడాలి
- కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు కనిపించకూడదు
- రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తేయండి
- రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కుప్పం నుండే శ్రీకారం
- కుప్పంలో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

తన ప్రాధాన్యం, ఆలోచనలు, నిర్ణయాలకు అనుగుణంగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేసి పనులు ప్రారంభించాలని సూచించారు. కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో కనిపించకూడదు. రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తి వేయండి. రౌడీయిజం చేసేవారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. గత 5 ఏళ్లు అధికారులు మనసు చంపుకుని పని చేశారు. వైసీపీ నేతల పైశాచిక ఆనందానికి కొందరు అధికారులు సహకరించారు. నా సొంత నియోజకవర్గానికి నేను రాలేని, మాట్లాడలేని పరిస్థితిని గత ఐదేళ్లలో కల్పించారు. నా పైనా హత్యాయత్నం కేసు కూడా పెట్టారు. 2019 వరకు నాపై ఒక్క కేసు కూడా లేదు...కానీ గత 5 ఏళ్లలో అక్రమ కేసులు అనేకం పెట్టారు. ప్రభుత్వ వ్యవస్థలు నాశనం అవ్వడంపై నేను చాలా బాధపడ్డాను. కుప్పంలో మళ్లీ ప్రశాంతమైన వాతావరణం రావాలని సీఎం చంద్రబాబు అన్నారు.

### ప్రణాళికలు సిద్ధం చేయండి... మార్పు కనిపించాలి

నియోజకవర్గంలో కొన్ని సమస్యలు సవాళ్లు విసురుతున్నాయి. తాగునీటి సమస్యను పరిష్కరించాలి. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా ఇంటింటికీ తాగునీరివ్వడంతో పాటు, హంద్రీనీవా కాల్వ పనులు పూర్తికి ప్రణాళిక సిద్ధం చేయండి. వ్యవసాయంలో మెరుగైన విధానాలు తీసుకురావాలి. డెయిరీ, మిల్క్, సిల్క్, తేనె ఉత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. కుప్పానికి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు తెస్తాం. ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా కుప్పాన్ని ఎడ్యుకేషన్ హబ్ చేస్తాం అని అన్నారు.

యువతలో నైపుణ్యాన్ని లెక్కించేందుకు, అవకాశాలు కల్పించేందుకు, వారిలో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సబ్సిడీలు అందించడంపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి డిపార్ట్మెంట్ నుంచి పక్కా ప్రణాళికతో రావాలని... నెలల వ్యవధిలోనే కుప్పంలో మార్పు చూపించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.

# ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎన్నో కష్టాలు పడ్డారు





- మీ ఆత్మస్థైర్యం ముందు నాటి ప్రభుత్వ కుట్రలు పని చేయలేదు
- పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి పదవులిచ్చే బాధ్యత నాది
- కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటన

కుప్పం(చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనలో కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతలు పడ్డ కష్టాలన్నీ తనకు గుర్తున్నాయని... కష్టపడి పనిచేసిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత తనదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. టీడీపీని బలహీన పరచాలనుకున్న నాటి ప్రభుత్వ కుట్రలు.. నేతలు, కార్యకర్తల ఆత్మస్థైర్యం ముందు పని చేయలేదన్నారు. కుప్పం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు బుధవారం సమావేశమయ్యారు. గత ఐదేళ్ల పని తీరును, ఎన్నికల్లో అవలంబించిన విధానాలపై చంద్రబాబు సమీక్షించారు. 2029 ఎన్నికలకు ఏ ప్రణాళికతో పని చేయాలో నేతలు, కార్యకర్తలకు సూచించారు. అనంతరం వారిని ఉద్దేశించి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... 8 సార్లు నేను కుప్పం నుండి ఎమ్మెల్యేగా గెలిచాను... గత ఐదేళ్లలో పాలనలో జరిగినంత హింస, దాడులు, దారుణాలు ఏనాడూ చూడలేదు. నన్ను నైతికంగా దెబ్బతీయాలని చూశారు... స్థానిక నేతలు, కార్యకర్తలపై దాడులుచేసి,ప్రలోభాలకు గురిచేసి నాయకత్వాన్ని దెబ్బతీయాలని చూశారు..అయినా వారి ఎత్తులు సాగలేదన్నారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారు. టీడీపీ అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయనీయ లేదు. నేను జిల్లా పర్యటనకు వస్తే జీవో-1 తెచ్చి రాకుండా అడ్డుకున్నారు.నిరసన తెలిపిన కార్యకర్తల పైనా అక్రమ కేసులు బనాయించారు.అక్రమంగా 10మందిని అరెస్టు చేసి 30 రోజులపాటు జైల్లో పెట్టారు. ఇలా ఒకటని కాదు... అన్ని విధాలుగా ప్రయత్నించి కుప్పంలో టీడీపీని దెబ్బకొట్టాలని చూశారు. వాటన్నింటిని తట్టుకుని మీరు పనిచేశారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి నాటి ప్రభుత్వం రూపాయి కూడా ఖర్చు చేయలేదన చంద్రబాబు అన్నారు.

### సామాన్య కార్యకర్తలను మంత్రులు, ఎంపీలను చేసిన చరిత్ర టీడీపీది

నాపై రెండు గురుతర బాధ్యతలున్నాయి. ఒకటి కుప్పంను దేశంలోనే నెంబర్-1 నియోజకవర్గంగా అభివృద్ధివైపు తీసుకెళ్లడం...రెండుకుప్పంలో పార్టీకోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి పదవులు ఇవ్వడం. మీరంతా ప్రజలతో మమేకమైపనిచేయాలి. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు మీరు కూడా చేయొద్దు. గత ప్రభుత్వానికి... మన ప్రభుత్వానికి మధ్య మార్పు ప్రజలకు కనిపించాలి. మనమంతా క్రమశిక్షణ, బాధ్య తతో ఉండాలి. బాగా పని చేస్తే ఏస్థాయి నాయకుడు అయినా... వారి ఇంటకి వెళ్లి నేనే అభినందనలు తెలుపుతా. నాచుట్టూ తిరగకుండా పార్టీపై దృష్టి పెట్టాలి. సామాన్య కార్యకర్తలను ఎంపీలు,మంత్రులుగా చేసిన చరిత్ర మన టీడీపీకి ఉంది.కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికీ న్యాయం చేసే పూచి తనదని టీడీపీ నేతలు, కార్యకర్తలకు సీఎం చంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారు.



చైతన్యరథం

## టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేష్

అమరావతి: పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలను విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం సాయంత్రం విడుదల చేశారు. పరీక్షలో విజ యం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు అధికారిక వెబ్ సైట్ www.bse.ap.gov.inలో విద్యార్థులు తమ ఫలితాలను తెలుసుకోవచ్చునన్నారు. మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు జరిగిన ఈ పరీక్షలకు 1. 6లక్షల మంది విద్యార్థు లు దరఖాస్తు చేసుకున్నారు. జనరల్ కేటగిరీతో పాటు ఒకేషనల్ ఫలితాలు కూడా విడుదల చేశారు.

## విశాక ఉక్కును సెయిల్‌లో విలీనం చేయండి

- కేంద్ర మంత్రికి బీజేపీ ఎంపీల వినతి



న్యూఢిల్లీ: వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్ (స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా)లో విలీనం చేయాలని దగ్గుబాటి పురందేశ్వరి నేతృత్వంలోని బీజేపీ ఎంపీల బృందం బుధవారం కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి కుమారస్వామిని కలిసి విజ్ఞప్తి చేసింది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాటలోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఇందు కోసం ఒక యాక్షన్ ప్లాన్ ను తయారు చేసి కేంద్రమంత్రి కుమార స్వామికి వినతిపత్రం సమర్పించారు. విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అనే ఉద్యమం నుండి వచ్చిన ఒక భారీ పరిశ్రమ వైజాగ్ స్టీల్ ప్లాంట్ అనే విషయాన్ని కుమార స్వామికి తెలిపారు. ఆంధ్రుల సెంటిమెంట్‌ను గౌరవిస్తూ నిర్ణయం ఉండాలన్నారు.
స్టీల్ ప్లాంట్ ను సమర్థవంతంగా నిర్వహిస్తూ లాభాల బాటలోకి తీసుకుని వచ్చే కోణంలో మాత్రమే విధానాలు ఉండాలనే అంశంపై సుదీర్ఘ చర్చలు జరిపారు. స్టీల్ ప్లాంట్‌కు పూర్వ వైభవం తీసుకొని వచ్చేందుకు అవసరమైన అన్ని విషయాలను పరిగణిలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని పురందేశ్వరి కోరారు.

బీజేపీ ఎంపీల వినతికి కుమారస్వామి సానుకూలంగా స్పందించారు. అధికారులతో కూలంకుషంగా చర్చలు జరిపిన తరువాత ఇదే విషయం పై రెండు నెలల్లో మరో మారు సమావేశం నిర్వహించుకుందామని ఎంపీ పురందేశ్వరికి హామీ ఇచ్చారు. కేంద్రమంత్రి కుమార స్వామిని కలిసిన వారిలో ఎంపీ పురందేశ్వరితో పాటు ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, సాగి కాశీ విశ్వనాథరాజులు ఉన్నారు.

## ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి: హైకోర్టు

అమరావతి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ద్విచక్రవాహనం నడిపే వారందరూ హెల్మెట్ ధరించడం తప్పనిసరంటూ ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. హెల్మెట్ ధరించని పక్షంలో పోలీసులు కేసులునమోదు చేయవచ్చని స్పష్టం చేసింది. రాష్ట్రంలో అనేకమంది రోడ్డు ప్రమాదాల్లో మర ణిస్తున్నారని., హెల్మెట్ లేకపోవడం కూడా మరణాలకు కారణమంటూ హైకోర్టులో న్యాయవాది తాండవ యోగేశ్ పిటిషన్ వేశారు. దీనిపై వాదనలు విన్న హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్.. బైక్ నడిపే వారికి హెల్మెట్ తప్పనిసరి చేస్తూ బుధవారం ఆదేశాలు జారీచేశారు. పోలీసులు తనిఖీలు చేసే సమ యంలో తప్పనిసరిగా బాడీ కెమెరా ధరించాలని హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల్లో పేర్కొన్నారు.

# ఉపాధ్యాయ బదిలీల్లో రాజకీయ జోక్యం ఉండొద్దు!



- టీచర్లపై అనవసర యాప్‌ల భారాన్ని తగ్గించండి
- ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య తగ్గుదలపై నివేదిక ఇవ్వండి
- పాఠశాల విద్య ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలు

అమరావతి (చైతన్యరథం): ఇకపై ఉపాధ్యాయ బదిలీలు పారదర్శకంగా జరిగాలని అధికారులను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. పాఠశాల విద్యలో చేపట్టాల్సిన మార్పులు,ప్రమాణాల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సచివాలయంలో బుధవారం సాయంత్రం దాదాపు 3 గంటలపాటు సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఉపాధ్యాయుల బదిలీలవిషయంలో గతంలో మాదిరి రాజకీయ వత్తిళ్లకు తావులేకుండా విధి విధానాలను రూపొందించాలని పాఠశాల విద్య కమిషనర్‌ను ఆదేశించారు. ఈ విషయంలో ఉపాధ్యాయ సంఘాల సలహాలు,సూచనలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.ఉపాధ్యాయులకు బోధనేతర పనులు, అనవసరమైన యాప్‌ల భారాన్ని తగ్గించి, పూర్తిస్థాయి బోధనపైనే దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పేరెంట్స్ కమిటీలను భాగస్వాములనుచేసే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు.మూసివేసిన పాఠశాలలకు సంబంధించిన పూర్తి వివరాలను రాబోయే సమీక్షలో సమర్పించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలుసూచనలు చేశారు. పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఎన్ని నిధులు అవసరమవుతాయనే అంశంపై అధికారులను వాకబు చేశారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు పెద్ద ఎత్తున విద్యార్థులు బదిలీ కావడానికి గల కారణాలు అన్వేషించి సమగ్ర నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. దీంతో పాటు చిల్డ్రన్ లెర్నింగ్ అవుట్ కమ్స్, విద్యా ప్రమాణాల పెంపునకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే అంశంపై సమగ్రంగా చర్చించారు. విద్యా ప్రమాణాల పెంపునకు దేశంలో అత్యుత్తమ విధానాలు ఎక్కడఅమలవుతున్నాయో అధ్యయనంచేసి నివేదిక అందించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా జర్మనీ, ఆస్ట్రియాతోపాటు పలు అభివృద్ధి చెందిన దేశాల విద్యా వ్యవస్థలను మంత్రి ప్రస్తావించారు.రాయలసీమ ప్రాంతంలోఎక్కడ పాఠశాలల కొరత ఉంది,ఎక్కడ నూతన పాఠశాలలు ప్రారంభించాలనే అంశాలపైనా ఈ సమావేశంలో అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు. ఈ సమీక్షాసమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ కోన శశిధర్, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సురేష్ కుమార్, సమగ్రశిక్ష స్టేట్‌ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాస రావు, అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నిధి మీనా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ముఖం చూపలేక జగన్‌రెడ్డి కుయుక్తులు

- ప్రతిపక్ష హెూదా కోసం స్పీకర్‌కు లేఖ రాయడం సిగ్గుచేటు
- కనీస అవగాహన లేకుండా ప్రతిపక్ష నేత హెూదా కోరడం హేయం
- ఆ హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననటం దారుణం
- ఇకనైనా జగన్ అధికార భ్రాంతి నుండి బయటకు రావాలి
- కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి ధ్వజం



అమరావతి(చైతన్యరథం): మాజీ సీఎం జగన్‌రెడ్డి జనాలకు మొఖం చూపించుకోలేక కుయుక్తులకు తెరలేపాడని.. ప్రతిపక్ష హెూదా ఇవ్వాలంటూ స్పీకర్‌కు లేఖ రాయటం సిగ్గుచేటని కడప ఎమ్మెల్యే ఆర్ మాధవిరెడ్డి ధ్వజమెత్తారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన, ఒకసారి ఎంపీ,ఒకసారి సీఎంగా పనిచేసిన జగన్‌రెడ్డికి అసెంబ్లీ రూల్స్‌పై కనీస అవగాహన లేదని విమర్శించారు. సిగ్గులేకుండా ప్రతిపక్ష హెూదా అడుగుతున్నారంటూ మండిపడ్డారు. అధికారం ఉంటేనే అసెంబ్లీలోకి అడుగుపెడతారా? సీఎం అయితేనే గాని జగన్‌రెడ్డి అసెంబ్లీలోకి రారా? అసెంబ్లీకి వచ్చి నియోజకవర్గ సమస్యలపై గళమెత్తకుంటే నిన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఏమని సమాధానం చెబుతావ్ జగన్‌రెడ్డి అని మాధవిరెడ్డి ప్రశ్నించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆమె బుధవారం మీడియాసమావేశంలో మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రతిపక్ష హెూదా కోసం స్పీకర్‌కు లేఖ రాయడం చూస్తే ఆయనకు రాజ్యాంగంపై ఎటువంటి అవగాహన లేదని స్పష్టం అవుతోందన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు పొందేందుకు మొత్తం సభ్యుల్లో 10శాతం సీట్లు ఉండాల్సిన అవసరం లేదని లేఖ రాయడమే దీనికి ఉదాహరణ. రూల్ నెంబర్.56, క్లాజ్ సీలో మొత్తం సభ్యుల్లో పదో వంతు ఉంటేనే ప్రతిపక్ష హెూదా వస్తుందని స్పష్టంగా పేర్కొన్నారు. ప్రజలకు మొఖం చూపించే ధైర్యం లేకే జగన్‌రెడ్డి రకరకాల కుయుక్తులు పన్నుతున్నారు.ప్రతిపక్ష హెూదాకు 10 శాతం సభ్యులు ఉండాల్సిన అవసరం లేదనడం జగన్‌రెడ్డి దిగజారుడు తనానికి నిదర్శనం. జగన్‌రెడ్డి ప్రజల కోసం పనిచేయకుండా అధికారం ఉంటేనే పనిచేస్తాననడం దారుణమని మాధవిరెడ్డి తప్పుబట్టారు.

ఉమ్మడి రాష్ట్రంలో 1994లో 26సీట్లు గెలవడంతో కాంగ్రెస్ ఎమ్మెల్యే జనార్దన్‌రెడ్డికి ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదు. ప్రమాణ స్వీకారంలో ఆయనను అక్షర క్రమంలోనే పిలిచారు. కానీ నేడు టీడీపీ మాత్రం.. మాజీ ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డిని గౌరవించి మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆయన చేత ప్రమాణం చేయించింది. ఆ ఇంగితం కూడా జగన్ రెడ్డి చూపించడంలేదు. 2014 నుండి 19 వరకు పార్లమెంట్‌లో కాంగ్రెస్‌కు తగినన్ని సీట్లు రాకపోవడంతో ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదు, ఇది భారత రాజ్యాంగం ప్రకారం ఉన్న నిబంధన. ఇన్ని రోజులు రాజారెడ్డి రాజ్యాంగం నడిపిన జగన్‌రెడ్డి కోసం భారత రాజ్యాంగం మార్చి కొత్త రాజ్యంగం రాస్తేనే అసెంబ్లీకి వస్తానని చెప్పడం సిగ్గుచేటని మాధవిరెడ్డి విమర్శించారు.

### దొంగ నాటకాలు

స్పీకర్ ఎన్నిక రోజు వైసీపీ నేతలు ఒక్కరు కూడా అసెంబ్లీకి రాలేదు. దాచుకోవడం, దోచుకోవడానికి తప్ప ప్రజా సేవకోసం వచ్చిన పార్టీ వైసీపీ కాదని ప్రజలు గమనించారు. లేఖ రాసి సానుభూతి కొట్టేసి జనాల్లోకి వెళ్లడానికి జగన్ నాటకాలు ఆడుతున్నారు. నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను ఏనాడు జగన్‌రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదు. అరుగురు శాసన సభ్యులను లాగేస్తే టీడీపీ ప్రతిపక్ష హెూదాను కోల్పోతుందని అప్పట్లో పేర్ని నానితో అనిపించిన మాటలు రికార్డుల్లో ఉన్న విషయం జగన్‌రెడ్డి మరచిపోయారా? అ రోజు టీడీపీలోని ఎమ్మెల్యేలను లాక్కుని మా పార్టీకి ప్రతిపక్ష హెూదా లేకుండా చేయాలని చూసిన మీరు ఈ రోజు ప్రతిపక్ష హెూదా కోసం పాకులాడుతూ.. ఏ మొఖం పెట్టుకుని మాట్లాడుతున్నారు? నాడు ప్రతిపక్షంలో ఉన్న మేము ప్రజల సమస్యలపై పోరాడామని మాధవిరెడ్డి గుర్తుచేశారు.

నేడు కుంటి సాకులతో జగన్‌రెడ్డి అసెంబ్లీకి వెళ్లకుండా కుయుక్తులు పన్నడం ప్రజలు గమనిస్తున్నారు. అధికారం ఉంటేనే జగన్‌రెడ్డి అసెంబ్లీలోకి వస్తారా? ప్రజలు మీకు ఓట్లు వేసింది ఎందుకు? మీ నియోజకవర్గ ప్రజల సమస్యలు మీకు పట్టవా? 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పినా మారరా? ఇకనైనా జగన్ అధికార భ్రాంతి నుండి బయటకు వచ్చి ప్రజల సమస్యలను పట్టించుకోవాలి. జగన్ పాలనలో నష్టపోని వర్గమంటూ ఎవరూ లేరు. అందుకే జగన్‌రెడ్డిపై దాడులు చేస్తున్నారు. అందుకే కట్టుకున్న ప్యాలెస్‌లకు భారీ కంచెలు పెట్టుకుంటున్నాడని మాధవిరెడ్డి అన్నారు.

# రెండు రోజుల్లో పింఛన్ల పంపిణీ పూర్తికావాలి

**- అధికారులకు మంత్రి డోలా ఆదేశం**



అమరావతి: ఒకటి, రెండు రోజుల్లోనే పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి కీలక ఆదేశాలు జారీ చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీపై గ్రామ, వార్డు సచివాలయాల శాఖ అధికారులతో డోలా సమీక్షించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. సచివాలయ ఉద్యోగులంతా పింఛన్ల పంపిణీలో పాల్గొనాలని సూచించారు. ఊరికి దూరంగా కట్టిన సచివాలయాల మీద నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సచివాలయాలు, పంచాయతీల మధ్య సమన్వయ లోపాన్ని సవరించాలని అన్నారు.

## వారిపై చర్యలు తీసుకోవాలి..

జూలై ఒకటోతేదీన పింఛన్ల పంపిణీలో ఎలాంటి జాప్యం జరగడానికి వీల్లేదు. సచివాలయ ఉద్యోగులంతా పింఛన్ల పంపిణీలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలి. ఇప్పటి వరకు లక్షా 9వేల మంది వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా చేసి కూడా సెల్ ఫోన్లు, సిమ్ కార్డులు స్వాధీనం చేయని వారి సంగతేంటి.. అలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. చాలాచోట్ల గ్రామ, వార్డు సచివాలయ భవనాలు ఊరికి దూరంగా, ప్రజలకు ఏవిధంగానూ అందుబాటులో లేకుండా ఉన్నాయి. అవన్నీ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. అలాంటి వాటిపై వెంటనే సమగ్ర నివేదిక ఇవ్వాలి. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగుల సెలవుల మంజూరుపై ఒక కచ్చితమైన విధానాన్ని రూపొందించాలని మంత్రి బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.

## పాత లోగోలు ఉండొద్దు..

సచివాలయాలు జారీ చేసే సర్టిఫికెట్లు, ఇతర సర్వీసు పత్రాలపై పాత లోగోలు లేకుండా జాగ్రత్త పడాలి. ఈ విషయంలో ఎక్కడైనా అలసత్వం వహించినట్లు తెలిస్తే చర్యలు తప్పవు. సచివాలయ భవనాల మీద రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని ఉంచాలి. రాష్ట్రంలో చాలా చోట్ల గ్రామ సచివాలయాలకు, పంచాయతీలకు మధ్య సమన్వయం లేదు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం ఇతర శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులను సైతం సంప్రదించి అవసరమైతే ఒక కమిటీ వేసుకుని సమన్వయాన్ని సాధించాలి. గ్రామ, వార్డు సచివాలయాల రోజు వారి వ్యవహారాలను పరిశీలించేలా మండల స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలి. రక్త హీనత, ఆహార లోపం, బడి బయటి పిల్లలు, పాఠశాలల్లో మౌలిక వసతులు వంటి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి పెట్టి పురోగతి సాధించాలని మంత్రి బాల వీరాంజనేయ స్వామి ఆదేశించారు.

# ఎట్టకేలకు పిన్నెల్లి అరెస్ట్

- ముందస్తు బెయిల్ పిటిషన్లు కొట్టేసిన హైకోర్టు
- వెంటనే నరసరావుపేటలో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పరారీలోనే సోదరుడు వెంకట్రామిరెడ్డి



నరసరావుపేట: పల్నాడు జిల్లా మాచర్ల వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎట్టకేలకు అరెస్టయ్యారు. ఎన్నికల సమయంలో పాల్పడిన నేరాల కు సంబంధించి హైకోర్టు తాత్కాలిక ఉపశమనం నేపథ్యంలో పిన్నెల్లి ఇంత కాలం అరెస్టు కాకుండా తప్పించుకున్నా రు.పిన్నెల్లి ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు బుధవారం కొట్టివేయడంతో పోలీసులు వెంటనే ఆయనను నరస రావుపేటలో అరెస్ట్ చేసి పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయానికి తరలించారు.

గత మే 13న పోలింగ్ రోజు మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి రెచ్చిపోయారు. రెంటచింతల మండలం పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను ధ్వంసం చేశారు. బయటకు వస్తున్న సమయంలో చెరుకూరి నాగశిరోమణి అనే మహిళ నిలదీయటంతో ఆమెను తీవ్రంగా హెచ్చరిస్తూ దుర్భాషలాడారు. దీనిపై రెంటచింతల పోలీసులు 506, 509 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈవీఎం ధ్వంసం చేయడాన్ని అడ్డుకోబోయిన టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి చేశారు. దీనిపై ఎమ్మెల్యే, మరో 15 మందిపై సెక్షన్ 307, 147, 148, 120బీ, 324, రెడ్ విత్ 149 ఐపీసీ కింద రెంటచింతల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. తనను చంపేయాలని వైసీపీ శ్రేణుల్ని పిన్నెల్లి ఉసిగొల్పినట్టు శేషగిరిరావు ఫిర్యాదు చేశారు. ఈకేసులో రామకృష్ణా రెడ్డిని ఏ-1గా చేర్చారు. దాడి చేసిన ఎమ్మెల్యే అనుచరులు చింతా సుబ్బా రావు, మరికొందరిని కేసులో చేర్చారు.

మే 14న పిన్నెల్లి, ఆయన తమ్ముడు వెంకట్రామిరెడ్డి అనుచరులతో కలిసి కారంపూడిలో అలజడి సృష్టించారు. రౌడీమూకలతో టీడీపీ కార్యాలయంపై దాడిచేశారు. టీడీపీ సానుభూతిపరులపై దాడులు చేస్తూ ఆస్తుల విధ్వంసానికి పాల్పడ్డారు. అడ్డుకోబోయిన సీఐ నారాయణస్వామిపై దాడిచేయడంతో ఆయన గాయపడ్డారు. దీనిపై వీఆర్వో ఫిర్యాదు మేరకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి మరికొందరిపై సెక్షన్ 307, 332, 143, 147, 324, 149 సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. ఈ కేసులకు సంబంధించి తనను అరెస్టు చేస్తారనే భయంతో పిన్నెల్లి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆ తర్వాత హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా జూన్ 4వరకూ అరెస్టు వద్దని హైకోర్టు ఆదేశించింది.

జూన్ 4న ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఏజెంట్ల నియామకానికి ఇబ్బంది లేకుండా ఆయనకు అరెస్ట్ నుంచి మినహాయింపు ఇచ్చింది. అయితే నంబూరి శేషగిరిరావు దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పిన్నెల్లిని అరెస్టు చేయకపోవటంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు వెంటనే తగిన ఆదేశాలు ఇవ్వాలని చెప్పింది. హైకోర్టులో పిన్నెల్లి బెయిల్ పిటిషన్ ఆ తర్వాత విచారణకు వచ్చినా తీర్పు రిజర్వ్ చేసి ఉంచారు. బుధవారం బెయిల్ పిటిషన్లు కొట్టివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మొత్తం నాలుగు కేసుల్లోనూ అరెస్టు నుంచి రక్షణ కల్పించేందుకు హై కోర్టు నిరాకరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేసింది. నాలుగు పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేయడంతో పిన్నెల్లిని పోలీసులు అరెస్టు చేసి ఎస్పీ కార్యాలయానికి తరలించారు. అక్కడి నుంచి నరసరావుపేట ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు.

## పరారీలోనే పిన్నెల్లి సోదరుడు వెంకట్రామిరెడ్డి

కాగా ఈ కేసుల్లో నిందితుడిగా ఉన్న పిన్నెల్లి సోదరుడు వెంకట్రామిరెడ్డి అప్పటి నుంచి పరారీలో ఉన్నారు. అయితే పోలీసులు అతడిని ఎందుకు అరెస్ట్ చేయలేకపోయారని టీడీపీ ప్రశ్నిస్తోంది. పోలీసు శాఖలో కొంత మంది దిగువ స్థాయి అధికారులు ఇస్తున్న సమాచారంతోనే వెంకట రామిరెడ్డి తప్పించుకు తిరుగుతున్నారనే విమర్శలు వస్తున్నాయి.

# జగన్‌ను ఆవహించిన అసెంబ్లీ ఫోబియా!

**- టీడీపీ నేత సుధాకర్‌రెడ్డి ఎద్దేవా**



అమరావతి(చైతన్యరథం): మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అసెంబ్లీ ఫోబియా ఆవహించిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్‌బి సుధాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టడం కోసం సాకులు వెదుకుతున్నారని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చదువు, పరీక్షలంటే భయపడే పిల్లలు మారాం చేసినట్టు జగన్ మాట్లాడుతున్నారని చెప్పారు. సభా సాంప్రదాయాల్లో లేనప్పటికీ తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని ఆరోపించడం చౌకబారు చర్య అన్నారు. ఆయన పార్టీకి 40 శాతం ఓట్లు వచ్చినా 6.28 శాతం సీట్లు మాత్రమే వచ్చాయన్నారు. 10 శాతం సీట్లు రాక పోవడం వల్ల ఆయనకు ప్రతిపక్ష నాయకుని హోదా ఇవ్వలేదని వివరించారు. దీనిని వక్రీకరిస్తూ 1984లో లోక్ సభలో టీడీపీ నేత ఉపేంద్రకు, 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ నేత పీ జనార్దన్ రెడ్డికి 10 శాతం సీట్లు లేకపోయినా ప్రతిపక్ష నేత హోదా ఇచ్చారని తప్పుడు సమాచారం ఇచ్చారని తెలిపారు. వారిద్దరూ వారి వాదనల ద్వారా గుర్తింపు తెచ్చుకున్నారు తప్ప ప్రతి పక్ష హోదా వల్ల కాదని తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎస్ జయపాల్ రెడ్డి, ఎం వెంకయ్య నాయుడు తమ వాక్చాతుర్యం వల్ల జాతీయ స్థాయికి ఎదిగారని చెప్పారు. జగన్ రెడ్డి.. ఆడలేక మద్దెల ఓడు అన్న చందంగా శాసనసభ సమావేశాలలో మాట్లాడ లేక సాకులు చెపుతున్నారని ఎద్దేవా చేశారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు గతంలో టీడీపీ నేతగా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి చెప్పడం జగన్‌కు తగదన్నారు. సీఎం హోదాలోనే ప్రజల మధ్యకు వెళ్లడానికి భయపడి జగన్‌రెడ్డి పరదాలు కట్టుకు వెళ్లారన్నారు. ఇప్పుడు సమావేశాలను ఎదుర్కోలేక అసెంబ్లీకి రాకుండా ఉండేందుకు ఎత్తులు వేస్తున్నారని చెప్పారు. ఆయనను తొలి నుంచి భయం, ఆందోళనలు వెంటాడుతున్నాయన్నారు. ఆయనతో పాటు ఎన్నికైన మిగిలిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఒక్కరికి కూడా అసెంబ్లీలో మాట్లాడే దమ్ము, తెలివి తేటలు లేవని సుధాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే వారికి శిక్ష తప్పదు

**పిన్నెల్లి అరెస్ట్‌పై భారత ఎన్నికల సంఘం**




అమరావతి జూన్ 26: ఎన్నికల ప్రక్రియకు విఘాతం కల్పించే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని భారత ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఇందుకు మాచర్ల మాజీ శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఉదంతమే నిదర్శమని తెలిపింది. ఈవీఎంలను ధ్వంసం చేసిన ఘటనకు సంబందించి ముందస్తు బెయిల్ పిటిషన్ను బుధవారం ఏపీ హైకోర్టు కొట్టి వేయడంతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు చేసిన సందర్భంగా భారత ఎన్నికల సంఘం స్పందించింది. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించే విషయంలో భవిష్యత్తులో ఇంక ఎవరూ ఇటువంటి దుశ్చర్యలకు సాహసం చేయరనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. ఈమేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి పత్రికా ప్రకటన వెలువడింది. ఈ ప్రకటనలో "ఈవీఎం డ్యామేజ్‌కు కారణమైన ఎమ్మెల్యేను అరెస్టు చేయదంతో ఈసీఐ ఆదర్శప్రాయమైన చర్యకు తార్కిక ముగింపు లభించింది. హోదాతో సంబంధం లేకుండా ఎవరూ చట్టానికి అతీతులు కాదనే సూత్రాన్ని ఇది బలపరుస్తుంది. ఈసీఐ ఎన్నికల ప్రక్రియను పరిరక్షించడానికి కట్టుబడి ఉంది మరియు ప్రజాస్వామ్యాన్ని బెదిరించే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవటం ఎంతో అవశ్యకం. ఈవీఎంలను డ్యామేజ్ చేసిన వారిని అరెస్టు చేయడం అనేది ఎన్నికల సమగ్రతను కాపాడుకోవడంలో ఈసీఐ యొక్క అంకితభావానికి ఒక నిర్దిష్ట ఉదాహరణ.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మే 13 వ తేదీన జరిగిన ఎన్నికల సందర్భంగా మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని రెంటచింతల మండలోని పాల్వాయి గేటు పోలింగ్ స్టేషన్ నెం.202 లో అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే పి.రామకృష్ణారెడ్డి ఈవీఎంలను ధ్వంసం చేసిన ఘటనను భారత ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. శాసనసభలో సిట్టింగ్ సభ్యుడు (ఎమ్మెల్యే) ఉద్దేశపూర్వకంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎం) ధ్వంసం చేయడం నేరపూరిత చర్యగా మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య ప్రక్రియపై జరిగిన ఘోరమైన దాడిగా కూడా ఈసీఐ పరిగణించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛాయుతమైన మరియు న్యాయమైన ఎన్నికలను నిర్వహించడానికి ఈవీఎంలు మూల స్తంభాలు. అటువంటి ఈవీఎంలను పాడు చేయడం వల్ల ఎన్నికల ప్రక్రియ యొక్క సమగ్రత దెబ్బతింటుంది, ఓటర్ల ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉంది మరియు ఎన్నికల ఫలితాల చట్టబద్ధతపై సందేహాన్ని కలిగిస్తుంది. దేశంలో ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించాల్సిన భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఈ సంఘటనను చాలా తీవ్రంగా పరిగణించింది. ఆదర్శప్రాయమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వీడియో ఫుటేజ్ లను పరిశీలించిన తర్వాత, ఎమ్మెల్యేను తక్షణమే అరెస్టు చేయాలని మే 21న ఈసీఐ ఆదేశించింది. ఈ సందర్భంగా మాచర్ల మాజీ సిట్టింగ్ ఎమ్మెల్యే పై పోలీసులు కేసు నమోదు చేశారు. నమోదైన ఈ కేసు నుండి తప్పించుకునేందుకు నిందితులు ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టులో పిటిషనను దాఖలు చేయడం జరిగింది. ఏపీ హైకోర్టు బుధవారం ఆ బెయిల్ పిటిషన్ ను కొట్టివేయంతో ఈవీఎంల ధ్వంసానికి పాల్పడిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలీసులు అరెస్టు చేశారు.

# అధైర్యపడొద్దు... అండగా ఉంటా!



- 'ప్రజాదర్బార్'కు తరలివచ్చిన ప్రజలకు లోకేష్ భరోసా
- సమస్యలు విన్నవించేందుకు ఉదయం నుంచే బారులు తీరిన జనం







అమరావతి(చైతన్యరథం): కష్టాల్లో ఉన్నవారికి అండగా తానున్నానంటూ సమస్యల పరిష్కారం కోసం 'ప్రజాదర్బార్' కు తరలివచ్చిన ప్రజలకు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో బుధవారం నిర్వహించిన 'ప్రజాదర్బార్' కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే నారా లోకేష్‌ను నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించేందుకు బారులు తీరారు. ఎవరూ అధైర్యపడవద్దని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని యువనేత హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి వద్ద నుంచి వినతిపత్రాలు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తాం

మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సభ్యుల గౌరవ వేతనాలు పెంచాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తమకు నెలకు రూ.3వేల గౌరవ వేతనం ఇస్తున్నారని, దీనిని రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచాలని కోరారు. పాఠశాలల్లో అదనంగా రాగిజావ, కోడిగుడ్లు ఉడకబెట్టేందుకు ఎలాంటి అదనపు వేతనం ఇవ్వడం లేదని, అందుకయ్యే గ్యాస్ కూడా తమ జీతం డబ్బుల నుంచే ఖర్చుపెట్టుకుని విద్యార్థులకు అందిస్తున్నామని వాపోయారు. జీతాలు సక్రమంగా అందడం లేదని, పని ఒత్తిడి కూడా అధికంగా ఉందని లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో తమ సమస్యలను వినేవారు కూడా కరువయ్యారని, కూటమి ప్రభుత్వం ద్వారానే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి ప్రజాదర్బార్‌కు వచ్చామన్నారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తామని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజనంలో ప్రస్తుతం విద్యార్థులకు అందించే మెనూను అడిగి తెలుసుకున్నారు. మెనూ ఏవిధంగా ఉంటే విద్యార్థులు ఇష్టపడతారో వివరాలు ఇవ్వాలని తనను కలిసిన కార్మికులను కోరారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సభ్యుల సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## దివ్యాంగ పెన్షన్ అందించండి

దివ్యాంగులైన తమకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి మండలం చినకాకానికి చెందిన మంచాల సీతారామయ్య, ఓబులమ్మ దంపతులు లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్వర్ణకార చేతివృత్తిపై జీవనం సాగించే తాను అనారోగ్యానికి గురై ఇంటికే పరిమితం అయ్యానని, పెన్షన్ మంజూరు చేయించి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన బుట్టా పానకాలు కోరారు. విదేశాల్లో ఎంబీబీఎస్ చదువుతున్న తన కుమార్తెకు విదేశీ విద్య పథకం ద్వారా ఆర్థికసాయం చేయాలని ఉండవల్లికి చెందిన ఆలపాటి సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుడైన తనకు నాలుగు చక్రాల మోటర్ సైకిల్ ఇప్పించి ఆదుకోవాలని తాడేపల్లి మండలం సీతానగరానికి చెందిన ఎస్.రమేష్ విన్నవించారు. మంగళగిరి పట్టణంలో ఆశావర్కర్లుగా పనిచేస్తున్న తమకు పనికి తగ్గ జీతం ఇవ్వాలని, పని ఒత్తిడి తగ్గించాలని, సెలవులు మంజూరు చేయించాలని ఆశావర్కర్లు కోరారు. 2022 సంవత్సరంలో వెలువడిన 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను త్వరగా భర్తీ చేయాలని ఏపీ నిరుద్యోగ యువత విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం కొమ్మాది గ్రామంలో నకిలీ సర్టిఫికెట్లు తయారుచేసి సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పి.సన్యాసిరావుపై చర్యలు తీసుకోవాలని విశాఖకు చెందిన బి.ప్రవీణ్ కుమార్ కోరారు. పరిమి కాలువ కింద తనకు మంజూరు చేసిన ఎకరం బంజరు భూమికి పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని గుంటూరు జిల్లా తాడికొండకు చెందిన ఈ.విజయకుమారి కోరారు. డిగ్రీ చదివిన తనకు ఉద్యోగం కల్పించాలని మంగళగిరికి చెందిన టి.కృష్ణ చైతన్య విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.









చైతన్యరథం





# వినతుల వెల్లువ

## స్వయంగా స్వీకరించిన సీఎం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో రెండో రోజు పర్యటనలో భాగంగా బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున వచ్చిన ప్రజల నుండి చంద్రబాబు నాయుడు స్వయంగా వినతులు స్వీకరించారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.









## ఓం బిర్లాకు చంద్రబాబు అభినందనలు

అమరావతి: వరుసగా రెండోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్‌డీఏ అభ్యర్థి ఓం బిర్లా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. 18వ లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికైన ఓం బిర్లాకు అభినందనలు.. మన పార్లమెంటరీ సంప్రదాయాలను నిలబెట్టి, చిత్తశుద్ధితో, విజ్ఞతతో సభను నడిపించడంలో ఆయన విజయం



సాధించాలని కోరుకుంటున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు.

## టీడీపీ ఏపీ అధ్యక్షుడిగా రేపు పల్లా బాధ్యతల స్వీకరణ



అమరావతి (చైతన్యరథం): తెలుగు దేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులపైన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుయాదవ్ మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో ఈ నెల 28 (శుక్రవారం)న బాధ్యతలు స్వీకరించనున్నారు. మధ్యాహ్యం 1.45గంటలకు జరిగే బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో టీడీపీ కోరింది.

## ఇంటర్మీడిట్ ఫస్టియర్ సప్లిమెంటరీ ఫలితాల విడుదల

అమరావతి: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం సాయంత్రం సచివాలయంలో విడుదల చేశారు. https://resultsbie.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు తమ ఫలితాలను తెలుసుకోవచ్చు. సప్లిమెంటరీలో మెరుగైన ఫలితాలు సాధించిన



విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## జగన్‌రెడ్డికి ప్రతిపక్ష నేత హోదా ఎలా ఇస్తారు?

- ఆ హోదాలేనిదే ప్రజా సమస్యలు చర్చించరా
- అజ్ఞానాన్ని బయటపెట్టుకొంటూ నవ్వులపాలు కావడం అలవాటైపోయింది
- మాజీ సీఎంపై సీ రామచంద్రయ్య విమర్శలు

అమరావతి(చైతన్యరథం):ఇటీవలి ఎన్నికల్లో కేవలం 11 సీట్లు మాత్రమే గెలుచుకున్న వైసీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డికి ప్రధాన ప్రతి పక్ష నేత హోదా ఏ విధంగా ఇస్తారని టీడీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ సీ రామ చంద్రయ్య ప్రశ్నించారు. ప్రతిపక్ష నేత హోదా లేనిదే ప్రజాసమస్యలపై చర్చించలేరా అని నిలదీశారు. 11 సీట్లు మాత్రమే పొందిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రధాన ప్రతిపక్ష నేత హోదా కావాలట.. ఆ హోదా ఉంటేనే ప్రజాసమస్యల్ని సమర్థ వంతంగా సభలో విన్పించగలరట.. అని రామ చంద్రయ్య ఎద్దేవా చేశారు. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడికి రాసిన లేఖలో జగన్ ఓ వింత, అసంబద్ధమైన వాదన చేశారు.

అందులో మొదటిది – జగన్‌ను ముఖ్య మంత్రి తర్వాత ప్రమాణ స్వీకారం చేయించకుండా.. మంత్రుల తర్వాత ప్రమాణం చేయించడం అప్రజాస్వామికం అట! అసలు జగన్.. తనను తన పార్టీ శాసన



సభ్యులు 10 మంది కలిసి నాయకుడిగా ఎన్నుకొన్నట్లు ప్రొటెమ్ స్పీకర్‌కు లేఖ ఇవ్వాలి కదా? ఆ లేఖ ఇవ్వనప్పుడు జగన్‌ను వైఎస్సార్ సీపీ లెజిస్లేచర్ పార్టీ నాయకుడని ప్రొటెమ్ స్పీకర్ ఎలా గుర్తిస్తారు? జగన్ అధికారికంగా లేఖ ఇవ్వనప్పటికీ.. గతంలో సీఎం పదవి నిర్వహించారు కనుక మంత్రుల తర్వాత ప్రమాణ స్వీకారం చేసేందుకు జగన్‌ను పిలిచారు. నిజానికి, ఈ ప్రభుత్వం జగన్‌కు ఇచ్చిన గౌరవం అది అని రామచంద్రయ్య తెలిపారు.

ఇక, రెండోది-ప్రధాన ప్రతిపక్ష నేతగా గుర్తింపు ఇవ్వడానికి 10 శాతం సీట్లు ఉండాలనే నిబంధన లేదు అని పేర్కొన్నా రు. కానీ, 10 శాతం సీట్లు రాకున్నా.. ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలనే రూల్ గానీ, నిబంధన గానీ ఉన్నదా? ఉంటే దానిని ఎందుకు మీరు మీ లేఖలో ఉదహరించ లేదని రామచంద్రయ్య ప్రశ్నించారు.

మూడవది – స్పీకర్ మిమ్మల్ని దుర్భాషలాడారన్నారు.స్పీకర్ కాక ముందు ఆయన చేసిన రాజకీయ వ్యాఖ్యల్ని.. ఆయన స్పీకర్ అయిన తర్వాత చేసినట్లుగా చెప్పటం వాస్తవాల్ని వక్రీకరించినట్లేనని రామచంద్రయ్య తప్పుబట్టారు.

జగన్ అధికారంలో ఉన్నప్పుడు పార్లమెంటరీ సంప్రదాయాలు, ప్రజాస్వామ్య నియమాలు పాటించి ఓ బెంచ్ మార్క్ ఏర్పాటు చేసి ఉంటే.. ఇపుడు వాటినే అనుసరించేవాళ్లం. ఆయన ఎన్నడూ ప్రజాస్వామ్య సూత్రాలను పాటించలేదు. రూల్ ఆఫ్ లా అన్నది ఆయన డిక్షనరీలోనే లేదు. జగన్‌కి నిజంగా ప్రజల సమస్యలను సభలో సమర్థవంతంగా లేవనెత్తాలని ఉంటే.. ఎక్కడ, ఏ విధంగా కూర్చున్నాం.. అన్నది ముఖ్యం కానేకాదు. గతంలో కమ్యూనిస్టులు, ఇండిపెండెంట్లు ఎటువంటి హోదా లేకున్నా..సమర్థవంతంగా తమ బాధ్యతల్ని నిర్వహించి.. ఉత్తమ పార్లమెంటేరియన్లుగా గుర్తింపు పొందారు.

### బీజేపీకి ఎందుకు మద్దతు ఇస్తున్నారు?

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమితో తలపడి ఓడిపోయిన జగన్.. తమ నలుగురు లోక్‌సభ సభ్యులు స్పీకర్ ఎన్నికలో ఎన్డీఏ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేయాలనే నిర్ణయం తీసుకొన్నారు. కారణం చెప్పగలరా? మీరు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండింటికీ వ్యతిరేకం అయినపుడు తటస్థంగా ఎందుకు ఉండటం లేదు. బీజేపీకి ఎందుకు మద్దతు ఇస్తున్నారు. ప్రజలకు ఈ విషయమై జగన్ వివరణ ఇవ్వాలి. పార్టీని ప్రైవేటు లిమిటెడ్ సంస్థ మాదిరిగా నడపడం వల్లనే ఓటమి ఎదురయిందని గుర్తించకుండా.. ఇంకా ఆ పద్ధతిలోనే ముందుకు వెళుతున్నారు. దీనిని అజ్ఞానం అనాలా? దురంహాకారం అనాలా.. జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఒక ప్రకటనలో రామచంద్రయ్య డిమాండ్ చేశారు.

# జగన్‌కు ప్రతిపక్ష నేత హోదా వచ్చే అవకాశం లేదు

అమరావతి: వైసీపీ అధ్యక్షుడు జగన్ ప్రధాన ప్రతిపక్ష నేత కాదని... ప్రతిపక్షంలో ఉన్న ఒక పార్టీకి ఫ్లోర్ లీడర్ మాత్రమేనని రాష్ట్ర ఆర్థిక, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. ప్రతిపక్ష హోదా రావాలంటే మొత్తం స్థానాల్లో 10 శాతం సీట్లు ఉండాలనే నిబంధన ఎక్కడా లేదంటూ స్పీకర్ అయ్యన్న పాత్రుడికి జగన్ లేఖ రాసిన నేపథ్యంలో పయ్యావుల స్పందించారు.

అమరావతిలో బుధవారం మీడియాతో పయ్యావుల మాట్లాడారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇచ్చే అవకాశం లేదన్నారు. ఆ హోదా రావడానికి ఆయనకు ఓ పదేళ్లు పడుతుందని వ్యాఖ్యానించారు. జగన్‌కు అప్పుడైన కేసీఆర్ కూడా గతంలో తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని గుర్తుచేశారు. స్పీకర్‌కు జగన్ లేఖ రాసి బెదిరించే ప్రయత్నం చేశారన్నారు. ప్రతిపక్ష నేత కావడం తన హక్కు అనే తరహాలో ఆయన లేఖ రాయడమేంటని నిలదీశారు.

### అసెంబ్లీ రూల్ బుక్ చదవాలి

ప్రజలు ఇచ్చిన తీర్పును జగన్ గుర్తించలేనట్టుంది. జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకూడదని జనమే నిర్ణయించారు. ఆ హోదాపై నిబంధనలు స్పష్టంగా

- ఆ హోదా రావటానికి మరో పదేళ్లు పడుతుందని మంత్రి పయ్యావుల వ్యంగ్యం
- ఆయన వైసీపీ ఫ్లోర్ లీడర్ మాత్రమే
- అసెంబ్లీ రూల్‌బుక్ చదవాలని హితవు
- ఇప్పటికైనా ప్రజల గురించి ఆలోచించాలని సూచన



ఉన్నాయి. అధికార పార్టీగా మేం హుందాగానే స్పందించి మంత్రులతో పాటు ప్రమాణం చేయించాం. దేశవ్యాప్తంగా అన్ని శాసన సభలు, పార్లమెంట్‌లో పాటించే నిబంధనలను జగన్ తెలుసుకోవాలి. ప్రతిపక్ష హోదా కోసం రాసిన లేఖ సలహాదారు సూచనల మేరకే రాశారా? ఆ సలహాలు తీసుకుంటే పూర్తిగా మునిగిపోతారు. మద్యం, ఇసుక ఖాతాల పుస్తకాలే కాదు... శాసనసభ పార్లమెంటరీ నిబంధనలు ఉండే కౌల్ అండ్ షక్దర్ పుస్తకం, అసెంబ్లీ రూల్ బుక్ చదవాలి. ఓనమాలు కూడా చూసుకోకుండా మీతో ఈ లేఖ రాయించారు. 10శాతం సభ్యులు కూడా లేకుండా ప్రతిపక్ష హోదా ఎలా వస్తుందని పయ్యావుల ప్రశ్నించారు.

### అప్పుడు మీ నోటితో మీరే చెప్పారుగా?

మొన్నటి వరకు ప్రభుత్వంలో ఉన్నప్పుడు చిటికేస్తే చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా కూడా ఉండదని జగన్ అహంకారపూరితంగా మాట్లాడారు. శాసనసభ సాక్షిగా జగనే 10శాతం నిబంధన గురించి స్వయంగా చెప్పారు కదా? మళ్లీ ఇప్పుడు 10శాతం నిబంధన లేదు... తూచ్ అంటారా? ప్రజలు అధికారం తీసేసినా కొసరు అధికారం కోసం పాకులాడుతున్నట్లుంది. ప్రతిపక్ష హోదాతో క్యాబినెట్ ర్యాంకు వస్తుంది... దానితో జులుం చేయొచ్చనుకుంటున్నారేమో! ఆ ధోరణి మార్చుకోండి. ఇప్పుడైనా ప్రజల గురించి ఆలోచించండి. సభలో మీరు మాట్లాడాలనుకుంటే... అందరి సభ్యుల్లాగే మీకూ మాట్లాడే హక్కు ఉంటుంది. 1984లో పార్లమెంట్‌లో ఉపేంద్రను ఫ్లోర్ లీడర్‌గా పేర్కొన్నారు తప్ప... ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు. ఉమ్మడి రాష్ట్రంలో 1994లో ప్రతిపక్ష నేతగా పీజేఆర్ లేరు. కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్‌గా అప్పటి స్పీకర్ ఆయన్ను గుర్తించారు. ఇవన్నీ రికార్డుల్లో ఉన్నాయని పయ్యావుల అన్నారు.

# దెబ్బతిన్న రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు

- ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి స్పష్టీకరణ
- సచివాలయంలో బాధ్యతల స్వీకరణ

అమరావతి: రాష్ట్రంలో దెబ్బతిన్న ఆర్ అండ్‌బీ రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు నిర్వహించి గుంతలు లేని రోడ్లుగా చేయడమే తక్షణ లక్ష్యమని రాష్ట్ర రోడ్లుభవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో వేద పండితుల వేద ఆశీర్వచనాల మధ్య పూజా కార్యక్రమం అనంతరం ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆర్‌అండ్‌బి శాఖకు బడ్జెట్లో రూ.14వేల 970కోట్ల రూపాయలు కేటాయిస్తే రూ.12వేల 64కోట్లు అంటే 80 శాతం ఖర్చు చేసి రోడ్లను బాగుచేశారన్నారు. అదేగత ప్రభుత్వ హయాం 2019-24 మధ్య ఆర్ అండ్ బికి రూ.19 వేల 428 కోట్లు బడ్జెట్‌లో నిధులు కేటాయించి కేవలం రూ.9 వేల 15 కోట్లు అంటే 46శాతం మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు. అంతేగాక గత ప్రభు త్వంలో జరిగిన రూ.2వేల 261కోట్ల పనులకు బిల్లులు చెల్లించలేదన్నారు. దీంతో పనులు చేసిన కాంట్రాక్టర్లు చాలా ఇబ్బంది పడుతున్నారని, ప్రస్తుతం టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మంత్రి జనార్ధన్‌రెడ్డి



పేర్కొన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 8,164కి.మీల జాతీయ రహదార్లు, 12,653కి.మీల రాష్ట్ర రహదార్లు, 27,062 కి.మీల ముఖ్య జిల్లా రహదార్లు, 5,663 గ్రామీణ రహదార్లు కలిపి మొత్తం 53వేల 542 కి.మీల రహదార్లు ఉన్నాయని మంత్రి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. గత ఐదేళ్లలో తగినన్ని నిధులు మంజూరు చేయని కారణంగా రోడ్లకు మరమ్మ త్తులు చేపట్టడం, గుంతలు పూడ్చే పనులు చేపట్టలేదన్నారు. రహదారుల ప్రాధాన్యాన్ని బట్టి ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి రోడ్లకు ఒక లేయరు తారుతో ప్రత్యేక మరమత్తుల కింద చేయాల్సి ఉంద న్నారు. అయితే గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయని కారణంగా ప్రస్తుతం సుమారుగా 22,007 కిలోమీటర్లు రోడ్లకు ప్రత్యేక మరమత్తులు చేయవలసి ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం దాదాపు 9,080కిలో మీటర్ల రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయన్నారు. తక్షణం 8,161 కిలోమీటర్లు ప్రధాన జిల్లా రహదార్లు, 3,340 కిలో మీటర్ల రాష్ట్ర రహదార్లు ప్రత్యేక మరమత్తులకై ప్రతిపాదనలు ఉన్నాయని మంత్రి తెలిపారు. దెబ్బ తిన్న రహదారులకు మరమ్మత్తులు చేపట్టి రోడ్లపై గుంతలు లేకుండా చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. జిల్లా అధికారులు నుండి గుంతలను పూడ్చేందుకు, అత్యవసర మరమత్తులకు రూ.284 కోట్లతో ప్రతిపాదనలు వచ్చాయని, నిధుల మంజూరు పై పరిశీలన చేస్తున్నట్టు మంత్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రంలో న్యూడెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో రూ.6,400 కోట్లతో 2 ప్రాజెక్టులు మంజూరు కాగా దానిలో 70శాతం బ్యాంక్ రుణం, 30శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా. రూ.3,014 కోట్లతో మొదటి ఫేజ్ క్రింద 13 ప్యాకేజీల్లో పనులు జరుగుతుండగా ఇప్పటి వరకూ రూ.510 కోట్ల పనులు జరిగాయని మంత్రి జనార్ధన్‌రెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వం న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఇచ్చిన రుణాన్ని సకాలంలో కాంట్రాక్టర్లకు చెల్లించక పోవడంతో పనులు మందకొడిగా జరుగుతున్నాయని మంత్రి తెలిపారు.

అదే విధంగా సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్(సీఆర్‌ఐఎఫ్) స్కీం కింద 1,959 కోట్ల రూపాయల వ్యయంతో 1,605కి.మీ.ల పొడవుతో 115 పనులు జరుగుతుండగా ఇప్పటికే రూ.428 కోట్లతో 350 కి.మీ.ల. పొడవున 39 పనులు పూర్తికాగా, 1255కి.మీ. పొడవున రూ.1531కోట్లతో 76పనులు పురోగతిలో ఉన్నా యని మంత్రి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. 2023-24లో సీఆర్‌ఐఎఫ్ పనుల చెల్లింపునకుగాను కేంద్ర ప్రభుత్వం రూ.483 కోట్లు విడుదల చేస్తే వాటిలో కేవలం రూ.253 కోట్లు మాత్రమే గత ప్రభుత్వం పనులకు చెల్లించి సుమారు రూ.230 కోట్లు గుత్తేదార్లకు చెల్లించకుండా పక్కదారి పట్టిం చిందని మంత్రి వివరించారు.

సేతు బంధన్ పథకం కింద పది ఆర్వోబీల నిర్మాణానికి రూ.592కోట్ల రూపాయలు మంజూరు చేయగా, ఇందులో 5 ఆర్వోబీల నిర్మాణానికి రూ.351 కోట్ల రూపాయలతో టెండర్ ప్రక్రియ పూర్తయి పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

ఈకార్యక్రమంలో రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ కార్యదర్శి యువరాజ్, అర్ అండ్ బి ఇఎన్సీలు కె.నయీముల్లా, వేణుగోపాల్ రెడ్డి, సీఈలు శ్రీనివాసులురెడ్డి, రామచంద్ర, వెం కటేశ్వరరావు, సుకన్య, బుచ్చిరాజు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నా మిత్రుడు చంద్రబాబుతో కలిసి పనిచేస్తా: మోదీ

## - ప్రధానిని కలిసిన టీడీపీ ఎంపీలు



న్యూఢిల్లీ:ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బుధవారం ఢిల్లీలో టీడీపీ ఎంపీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోదీ వారిని అప్యాయంగా పలకరించి మాట్లాడారు. రాబోయే ఐదేళ్లు రాష్ట్రంలో, కేంద్రంలో టీడీపీ, బీజేపీ కలిసి పని చేస్తాయని చెప్పారు. నా మిత్రుడు చంద్రబాబు నేతృత్వంలో కలిసి పని చేస్తామని ప్రధాని అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు మోదీ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.

అంతకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. టీడీపీ ఎంపీలతో అరగంట పాటు మాట్లాడారు. పార్లమెంట్ ఒక విశ్వవిద్యాలయం అని, పార్లమెంట్‌లో ఎంత ఎక్కువసేపు గడిపితే అంత ఎక్కువ నేర్చుకుంటారని ఎంపీలకు సూచించారు. ఏపీలో ఎన్డీయేకి మంచి ఫలితాలు వచ్చా యని అన్నారు. మీరంతా కష్టపడి పనిచేసి ఏపీకి, దేశానికి మంచి పేరు వచ్చేలా నడుచుకోవాలి. మీకు ఇష్టమైన అంశాలపై పార్లమెంట్ చర్చల్లో పాల్గొనాలని ఎంపీలతో మోదీ అన్నారు. ఇక డిబేట్‌లలో పాల్గొనేటప్పుడు రీసెర్చ్ చేసి మాట్లాడితే అందరి మన్ననలు పొందు తారని మోదీ సూచన చేశారు. మీకు నేను ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను. ఒక ఫోన్ చేస్తే చాలు. నేను అందుబాటులో లేకపోయినా నా కార్యాలయ అధికారులు నోట్ చేసుకుంటారు. సమయం చూసు కొని నేను మళ్లీ మీకు ఫోన్ చేస్తానని ప్రధాని మోదీ అన్నారు. కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, బైరెడ్డి శబరి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కలిశెట్టి అప్పలనాయుడు, తదితరులు ప్రధానిని కలిసిన వారిలో ఉన్నారు.

## ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా రెవిన్యూ సేవలు

**- అధికారులకు రెవిన్యూ మంత్రి అనగాని ఆదేశం**

అమరావతి:ప్రభుత్వానికి మంచిపేరు తీసుకువచ్చేలా ప్రజలకు మెరుగైనసేవలు అందజేయడంలో రెవిన్యూ శాఖ అధికారులు ప్రత్యేకశ్రద్ధ చూపాలని రాష్ట్రరెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదేశించారు.ప్రతివ్యక్తికి జననంనుండి మరణం వరకూ పలురకాల సేవలు అందజేయడంలో కీలకపాత్ర పోషించే రెవిన్యూ అధికారులు,ఉద్యోగులు ఎంతో ఓర్పు, నేర్పుతో ప్రజలకు సేవచేయడంవల్లే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే విషయాన్ని రెవిన్యూ ఉద్యోగులందరూ గుర్తించాలన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సర్వే, సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమావేశమై పలు ప్రాధాన్యతా అంశాల అమలుతీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ అంశాలకు సంబందించి ప్రజలు ఎక్కువగా సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అసలు ఎటువంటి అంశాలు, సందర్భాల్లో ప్రజలు సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందనే విషయాన్ని రెవిన్యూ అధికారులు ముందుగానే గుర్తించి,వాటి శాశ్వత పరిష్కారానికి తగుచర్యలు తీసుకోవాలన ఆదేశించారు. రెవిన్యూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రీవెన్సు సెల్‌ను కూడా ఏర్పాటు చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. అందుకు తగ్గట్టుగా రెవిన్యూశాఖలో మంచి అనుభవం గల అధికారులు తగు సూచనలు, సలహాలు అందజేయాలని అయనకోరారు.

రాష్ట్రంలో అమలవుతున్న డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడరనైజేషన్ ప్రోగ్రాం, రీ సర్వే, రీసర్వే గ్రామాల్లోని ఫైనల్ రికార్డుల స్థితిగతు లు, న్యూ సిటిజన్ సర్వీసెస్ అమలు, రెవిన్యూ అధికా రులకు అందజేసే సర్వేశిక్షణ, కుల ధృవీకరణ పత్రాల సత్వర జారీకై అనుసరిస్తున్న విధివిధానాలు, ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న పలుముఖ్యమైన ఫైళ్ళ స్థితి గతులు, తదితర అంశాలపై సీసీఎల్ఏ జి సాయిప్రసాద్, సర్వే శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్,సీసీఎల్ఏ జీ సాయిప్రసాద్, సర్వేశాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్, తదితరులతో పాటు ఆయాశాఖల ఉన్నతాధికారులు ఈసమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## పన్ను ఎగవేతదారులను అరికట్టండి

**ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్**

అమరావతి,చైతన్యరథం: పన్ను ఎగవేతదారులను అరికట్టి, సక్రమంగా పన్ను కట్టే వారిని ప్రోత్సహించేలా అధికారులు వ్యవహరించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు. పన్నుల విధానం చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమలను ప్రోత్సహించేలా ఉండాలని, అదే సమయంలో వ్యాపారస్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. బుధవారం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వాణిజ్య పన్నుల శాఖ కమిషనరేట్‌కు వెళ్లి ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

రాష్ట్రంలో వస్తువుల అమ్మకం, వినిమయం పెరిగేట్లు చూడాలన్నారు. హైకోర్టులో ప్రత్యేక ట్యాక్స్ బెంచ్ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. రాబోయే వంద రోజుల్లో చేయాల్సిన పనులను నిర్దేశించారు. ఈ సమీక్షలో చీఫ్ కమిషనర్ గిరిజా శంకర్, స్పెషల్ కమిషనర్ ఆనంద్, కమిషనర్లు రమేష్, రవి శంకర్ పాల్గొన్నారు.

## టీడీపీ మహిళా నేత మండవ రమ్యకృష్ణ మృతి బాధాకరం: సీఎం చంద్రబాబు

అమరావతి:గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకృష్ణ మృతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. శిర్డీ నుండి గన్నవరం వస్తున్న రమ్యకృష్ణ రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. గత ప్రభుత్వ దమణకాండను రమ్యకృష్ణ ధైర్యంగా ఎదుర్కొన్నారని, వైసీపీ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులతో రమ్యకృష్ణ కొన్ని రోజుల పాటు అజ్ఞాతంలో ఉన్నారన్న విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేసుకున్నారు. రమ్యకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రమ్యకృష్ణ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.

# స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు ఎటు మళ్లించారు?

- కార్పొరేషన్ ఖాతాలో మిగిలింది రూ.7 కోట్లు మాత్రమే
- 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.2092 కోట్లు ఉంటే... ఇప్పుడు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది?
- సమీక్షలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విస్మయం



అమరావతి: స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.2092.65 కోట్ల నిధులు ఉంటే ప్రస్తుతం కేవలం రూ.7 కోట్లు మాత్రమే మిగిల్చారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,ఆర్.డబ్ల్యూ.ఎస్., పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. బుధవారంనాడు మంగళగిరిలోని నివాసంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలు, కార్పొరేషన్‌కు ఉన్న నిధులు, రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ పాలన సమయంలో కార్పొరేషన్ నిధులు మళ్లింపు అంశంపై చర్చించారు.

2020-21లో రూ.728.35కోట్లు మాత్రమే ఈ కార్పొరేషన్ వినియోగించింది. 2021-22లో రూ.508 కోట్లు ఖర్చుచేశారు. ఆ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ.1066.36కోట్లు ఖాతాలో ఉన్నాయి. అయితే 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయ్యేనాటి కార్పొరేషన్ ఖాతాలో రూ.3 కోట్లు మాత్రమే ఉన్నాయని రికార్డుల్లో నమోదయింది. దీనిపై వివరణ ఇవ్వాలని, నిధులు ఎటు వెళ్ళాయి, ఏం చేశారో సవివరంగా పేర్కొనాలని అధికారులను పవన్ ఆదేశించారు.

ఆ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.70 కోట్లు నిధులు మంజూరు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.20కోట్లు నిధులు అందించింది. రూ.46కోట్లు ఖర్చుచేసింది. 2023-24లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధు లు, వాటిపై వచ్చిన వడ్డీతో రూ.239 కోట్లు నిధులు సమకూరాయి. ఖర్చు రూ.209 కోట్లు మేర చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికీ మిగిలినవి రూ.7.04 కోట్లు మాత్రమేనని పవన్ చెప్పారు.

### స్వచ్ఛాంధ్ర నిధులనూ వదల్లేదు

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు సక్రమంగా వినియోగమయితేనే ఈ సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలు అందుకోగలమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సదుద్దేశంతో, ప్రజారోగ్యం కోసం స్వచ్ఛ భారత్ మిషన్ తీసుకువచ్చారని అందులో భాగంగానే స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటైందని తెలిపారు. కేంద్రం ఇచ్చిన నిధులను నెలల తరబడి బ్యాంకు ఖాతాల్లో ఉంచడం, ఆ నిధుల ద్వారా వడ్డీ కూడా లభిస్తున్నా వినియోగించకుండా- ఆపైన ఇతర అవసరాలకు మళ్లించడం అనేది గత ప్రభుత్వ పాలకులు చేసిన ఓ దురదృష్టకర ప్రక్రియ అని పవన్ కళ్యాణ్ అన్నారు. అందుకు 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయ్యేనాటికి కార్పొరేషన్ ఖాతాలో కేవలం రూ.3 కోట్లు మిగల్చడమే ఉదాహరణ అన్నారు. దీన్నిబట్టే వైసీపీ పాలకులు ఏ స్థాయిలో నిధుల మళ్లింపునకు పాల్పడ్డారో అర్థం అవుతోందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లక్ష్యాలను గాలికొదిలేసి, వ్యవస్థలను నిర్వీర్యం చేసేశారని పవన్ కళ్యాణ్ విమర్శించారు.

2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.2092 కోట్లు నిధి ఉంటే... ఇప్పుడు జీతాలకు సరిపడా నిధులు మాత్రమే ఖాతాలో ఉండే పరిస్థితి ఎందుకు వచ్చిందని అధికారులను ప్రశ్నించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌లో నిధుల మళ్లింపుపై మరింత లోతుగా సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. నిధులు ఎటు మళ్లించారో,ఎవరి ఆదేశాలతో ఆ పని చేశారో కూడా తెలియచేయాలని, గత ఐదేళ్లలో ఈ సంస్థ చేపట్టిన కార్యక్రమాలపై సమగ్రంగా చర్చిద్దామని అధికారులకు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అప్పగించిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తిస్తా

- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వెల్లడి
- సచివాలయంలో బాధ్యతల స్వీకరణ

అమరావతి: రాష్ట్ర సాంఘిక సంక్షేమం, దివ్యాంగ, సీనియర్ సిటిజన్స్ సంక్షేమం, సచివాలయాలు, విలేజ్ వాలంటీర్ల శాఖల మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి బుధవారం సచివాలయంలోని మూడవ బ్లాక్‌లో మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు తనపై ఉంచిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, తన శాఖ ద్వారా పేదలకు మేలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. 2014-19 కాలంలో కొన్ని గురుకుల పాఠశాలల్లో అదనపు సీట్లు ఇచ్చామని, గత ప్రభుత్వంలో జగన్ ఆ సీట్లను రద్దు చేశారని ఆరోపించారు.

అవి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1600 ఉన్నాయని, సింగరాయకొండలో బైపీసీలో 40, ఎంపీసీలో 40 సీట్లు రద్దు చేశారని, వాటిని తిరిగి పునరుద్ధరిస్తూ తొలిసంతకం చేశానని మంత్రి చెప్పారు. పర్చూరు నియోజకవర్గం, నాగులుపాలెం గురుకుల పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టు కింద రూ. 15 లక్షలతో సోలార్ ప్రాజెక్టును హాట్ వాటర్ కోసం మంజూరు చేశామని, అక్కడే పాఠశాలలకు అందించే పళ్ళు, కూరగాయలు, గుడ్లు నిల్వకు కోల్డ్ స్టోరేజి రూమును రూ. 9 లక్షలతో పైలెట్ ప్రాజెక్టు కింద ఇస్తున్నామన్నారు.

గత ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కింద నోడల్ ఏజెన్సీగా సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ఉందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కలిపి రూ. 2505.56 కోట్లు, ఎస్సీ విద్యార్థులకు రూ. 131.82 కోట్లు గత ప్రభుత్వంలో బకాయిలు పెట్టారని మంత్రి తెలిపారు. వాటిని ఇప్పుడు తాము చెల్లించాల్సి వస్తోందని.. లేకపోతే విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేని పరిస్థితి ఉందన్నారు. ఎన్టీఆర్ విద్యా ఉన్నతి పథకంకు రూ. 199 కోట్లు బకాయిలు, అంబేద్కర్ విదేశీ విద్య పథకం కింద 5.69 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టారని మంత్రి పేర్కొన్నారు. మంచి స్కూల్స్‌ను గత ప్రభుత్వం రద్దుచేసి రూ. 60.10 కోట్లు బకాయిలు పెట్టిందన్నారు. ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటీ చట్టానికి సంబంధించి ఆర్థిక శాఖ నుండి రూ.21.81 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు.

అన్ని పథకాలపై గత ప్రభుత్వంలో మొత్తం బకాయి రూ.3573.22 కోట్లు రూపాయలుగా ఉందని, ఇప్పుడు ఆ భారం మొత్తం తమ ప్రభుత్వంపై పడిందని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. గురుకుల పాఠశాలల్లో జీతభత్యాలు, కాస్మటిక్ చార్జీలు, నిర్వహణ చార్జీలు, ఆర్జిత శెలవులు, పారిశుద్ధ్య కార్మికుల బిల్లులు రూ. 243.34 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం పేదలను మభ్యపెట్టినందునే ఎన్డీఏ కూటమిని ప్రజలు గెలిపించారని, వాలంటీర్లను తీసేస్తామని ఎక్కడా చెప్పలేదన్నారు. పెన్షన్లు ఒకటో తేదీన రూ. వెయ్యి పెంచి ఎరియర్స్ కలిపి మొత్తం రూ. 7 వేలు ఇస్తామని చెప్పామన్నారు. కాగా డోలా బాల వీరాజనేయ స్వామి భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌లు అభినందించారు.

### మంత్రి డోలాకు వర్ల శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): కొండపి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామిని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మర్యాదపూర్వకంగా బుధవారం ఆయన ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు దళితులకు పెద్ద పీట వేశారని.. దళితులకు వెన్నుదన్నుగా నిలిచిన గొప్ప వ్యక్తి చంద్రబాబు అని అందుకే దళిత బిడ్డల పురోభివృద్ధికి ఎంతగానో దోహదపడే సాంఘిక సంక్షేమ శాఖను దళిత



ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామికి ఇవ్వడం గర్వకారణంగా ఉందని వర్ల రామయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు ఇచ్చిన గురుతర బాధ్యతను గౌరవ ప్రదంగా భావించి దళిత బిడ్డల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని మంత్రికి సూచించారు. దళితులకు విద్యతో పాటు సమాజంలో గౌరవప్రదమైన జీవనానికి కృషి చేయాలని కోరారు. దళిత మంత్రిగా రాష్ట్ర సంక్షేమంతో పాటు దళితుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా కృషి చేసి సమాజంలో మంచి గౌరవాన్ని కైవసం చేసుకోవాలన్నారు.. మంత్రిగా డోలా రాజకీయ జీవితం పదిమందికి ఆదర్శంగా ఉండేలా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి గౌరవప్రదంగా వర్ల రామయ్యను ఆలింగనం చేసుకుని... చంద్రబాబు తనకు ఇచ్చిన మంత్రి పదవి యావత్ దళిత సమాజానికి ఇచ్చిన గౌరవమన్నారు. ఆ గౌరవానికి కించిత్తు మాట రాకుండా... దళిత బిడ్డల సంక్షేమంతో పాటు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకోసం అహర్నిశలు కృషిచేస్తానని... టీడీపీకి, తనపై నమ్మకం ఉంచి మంత్రిపదవి ఇచ్చిన చంద్రబాబుకు మంచిపేరు తెచ్చేలా పనిచేస్తానని డోలా తెలియజేశారు.

# పిన్నెల్లి పాపం పండింది

- ◆ ముందస్తు బెయిల్ పిటీషన్ల కొట్టివేతతో అరెస్ట్
- ◆ అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలు దోపిడీ
- ◆ దాడులు, హత్యలు, మారణకాండకు నిలయంగా మాచర్ల
- ◆ పిన్నెల్లి మాఫియా చేతిలో 8 మంది హతం
- ◆ 79 మందిపై దాడులు
- ◆ రెండు వేల కోట్ల రూపాయల దోపిడీ




అమరావతి, చైతన్యరథం: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామన్న విజ్ఞత మరిచి జగనాసుర టెర్రరిస్టు మార్గంలో నడిచి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు మాచర్లలో మారణహోమం సృష్టించారు. మాచర్ల నియోజకవర్గాన్ని ప్రైవేట్ ఎస్టేట్‌గా భావించారు. మాఫియాలతో ప్రైవేట్ సైన్యం నిర్మించారు. మాచర్ల ప్రజలను బానిసలు అనుకున్నారు. సహజ వనరులను కొల్లగొట్టారు. ప్రశ్నిస్తే పైశాచిక దాడులు చేశారు. రాజ్యాంగానికి అతీతంగా ప్రవర్తించారు. ప్రజాదరణతో కాకుండా భయకంపితులను చేసి ఎల్లకాలం పాలన చేయవచ్చునన్న పిచ్చి భ్రమల్లో తేలియాడారు. ఎన్నికల సమయంలో ప్రజలు తిరుగుబాటు చేయడంతో పారిపోయారు. ప్రజాకోర్టులో శిక్షించబడ్డ పిన్నెల్లి ఇప్పుడు చట్టం తన పని తాను చేసుకుపోవడంతో నాలుగు కేసులకు సంబంధించి పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రజాస్వామ్యానిదే అంతిమ విజయమని మరోసారి రుజువైంది. పిన్నెల్లి మాఫియా ఎనిమిది మంది ప్రాణాలను బలిగొంది. వివిధ వర్గాలకు చెందిన 79 మందిపై దాడులు చేశారు. ఇందులో బడుగు, బలహీన వర్గాల ప్రజలే అధికంగా ఉన్నారు. ఒకప్పుడు అప్పుల్లో మునిగిపోయిన పిన్నెల్లి సోదరులు ఇప్పుడు వేల కోట్లకు పడగలెత్తారు. 2011-12 ఏడాదిలో ఏడాదికి రెండు లక్షల రూపాయల ఆదాయంగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆస్తులు ప్రస్తుతం రెండు వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి.

## పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుల ముఠా చేసిన హత్యలు

1. తోట చంద్రయ్య, వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామం
2. కంచర్ల జల్లయ్య యాదవ్, దుర్గి మండలం జంగమేశ్వరపాడు గ్రామం
3. బత్తుల సుబ్బులు, దాచేపల్లి మండలంతంగెడ గ్రామం
4. ఖాదర్ భాషా,మాచవరం మండలం పిన్నెల్లి గ్రామం
5. అరెడ్డుల కోటయ్య యాదవ్, దుర్గి మండలం జంగమహేశ్వరపాడు గ్రామం
6. బయలమడుగు పిచ్చయ్య, పందిటివారిపాలెం గ్రామం
7. గన్నెబోయిన గంగరాజు, మాజీ సర్పంచ్ కొత్త పుల్లారెడ్డిగూడెం, వెల్దుర్తి మండలం
8. పంగా వెంకటేశ్వర్ యాదవ్, వెల్దుర్తి మాజీ ఎంపీపీ

## గ్రానైట్ మరియు గ్రావెల్ దోపిడీ - రూ.1,433 కోట్లు:

- ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లాల నుండి మాచర్ల మీదుగా ఇతర రాష్ట్రాలకు వెళ్లే గ్రానైట్ లారీలు పీఆర్కే ట్యాక్స్ కింద లారీకి రూ.25 వేల వరకు వసూల్ చేస్తున్నారు. రోజుకు 200 లారీలకు పైగా తరలిస్తూ ఐదేళ్లలో రూ.1200 కోట్లు దోచుకుంటున్నారు. ఈ వసూల్ బాధ్యతలు బంధువు శివతేజ రెడ్డికి అప్పగించాడు.
- మాచర్ల నియోజకవర్గం ఆత్మకూరు, రాయవరం, అలుగురాజుపల్లి, అడిగొప్పల అమ్మవారి గుడి పరిసర ప్రాంతాల్లో అక్రమంగా గ్రావెల్ తవ్వేశారు. గ్రావెల్ దోపిడీలో రూ.70 కోట్లు వెనకేశాడు.
- ఇటుక తయారీ వ్యాపారుల్ని బెదిరించి రూ.5 కోట్లు కప్పం వసూల్ చేశాడు. కప్పం కట్టని వారికి మట్టి సరఫరాను నిలిపివేసి వ్యాపారం నడవకుండా అవస్థలు పెట్టాడు.
- కండ్లకుంట్ల, వెల్దుర్తి మండలాల్లో వందలాది ఎకరాల్లో కంకర తవ్వి అమ్ముకుని రూ.40 కోట్లు వెనకేశాడు.

## పీఆర్కే ట్యాక్స్ :

- పేద బడుగు బలహీన వర్గాల కడుపుకొట్టి రేషన్ బియ్యాన్ని దారి మళ్లించి రూ.73 కోట్లు దోచుకున్నాడు.
- నాగార్జున సాగర్ సాగునీటి కాల్వల నిర్వహణ, మరమ్మతు పనుల్ని బినామీలకు కట్టబెట్టి పనులు చేయకుండానే బిల్లులు క్లియర్ చేయించుకుని రూ.30 కోట్లు తినేశాడు.
  పంచాయతీల పనులు చేయకుండానే చేసినట్లు చూపి రూ.15 కోట్లు స్వాహా చేశాడు.
- చిన్న నిర్మాణం చేయాలన్న కప్పం కట్టాల్సిందే. నిర్మాణ వ్యయాన్ని బట్టి ట్యాక్స్ వసూల్ చేశారు. కనీసం 5శాతం ట్యాక్స్ చెల్లిస్తే తప్ప అనుమతులు వచ్చే పరిస్థితి లేదు.
- రైతులు పొలం పాస్ పుస్తకాల కోసం దరఖాస్తు చేస్తే పిన్నెల్లికి రూ.15 వేలు కట్టాల్సిందే.
- ముడుపులు ఇవ్వనన్నందుకు పరాశక్తి సిమెంటుకు చెందిన ధర్మారెడ్డిపై దాడిచేసి ట్రాన్స్పోర్టు, లేబర్, యాష్ లాంటి కాంట్రాక్టులన్నీ చేజిక్కించుకున్నాడు.

## మద్యం దోపిడీ - రూ.400 కోట్లు:

- మాచర్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కనీసం 5 బెల్టు షాపులు ఏర్పాటు చేశారు. నంబర్ లేని వాహనాల్లో 'పి' బ్రాండ్ లిక్కర్ తరలిస్తూ అమ్మకాలు చేస్తున్నాడు. క్వార్టర్పై రూ.60 నుండి రూ.150 వరకు అధనంగా వసూల్ చేస్తూ ఐదేళ్లలో రూ.400 కోట్లు వెనకేశాడు.
- తెలంగాణ నుండి నాసిరకం మద్యం దిగుమతి చేసుకుని బార్లు, వైన్ షాపుల్లో అమ్మకాలు చేస్తున్నాడు.
- మాచర్లలోని గ్రీన్ పార్క్ వెంకటేశ్వర పబ్ సహా మరో 7 బార్లు కూడా పిన్నెల్లి చేతుల్లోనే ఉన్నాయి.

## పిన్నెల్లి భూ కబ్జాలు - 376 ఎకరాలు :

- పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పెదనాన్న పిన్నెల్లి రామిరెడ్డికి నలుగురు కుమార్తెలు ఉండగా వారిని బెదిరించి, 30 ఎకరాల వ్యవసాయ భూముల్ని బలవంతంగా తన పేర రాయించుకున్నాడు.
- సాగర్ రోడ్డులో రూ.50 కోట్ల విలువైన 250 ఎకరాల ప్రభుత్వ భూమిని రాత్రికి రాత్రే కబ్జా చేశాడు.
- మాచర్ల పట్టణంలోని వినాయకుని గుట్ట వద్ద 7 ఎకరాలు ఆక్రమించి ప్లాట్లుగా మార్చి రూ.20 కోట్లు వెనకేసుకున్నాడు.
- మాచర్ల పట్టణంలో ఎస్సీ, ఎస్టీలకు చెందిన భూముల్లో లే అవుట్ వేసి అమ్ముకున్నాడు.
- మాచర్ల పాత బజార్లో ఉన్న ఆంజనేయస్వామి గుడికి చెందిన 2 ఎకరాలను కబ్జా చేశాడు.
- విలువైన భూములు కనిపిస్తే తన అనుచరులతో కబ్జా చేయించి, సెటిల్మెంట్ల పేరుతో తక్కువ మొత్తానికి రాయించుకుంటున్నాడు.
  సాగర్ రోడ్డులో కొత్తపల్లి అడ్డురోడ్డులో రూ.15 కోట్ల విలువైన 5 ఎకరాల రైల్వే భూమి ప్లాట్లుగా మార్చి అమ్మేశాడు.
- వెల్దుర్తిలో రూ.10 కోట్ల విలువైన 30 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేసి అనుచరులు పేర రాయించాడు.
- వెల్దుర్తి మండలం కండ్లకుంటలో సర్వే నెం.323, 818లో 22 ఎకరాలను బినామీలతో కబ్జా చేశాడు.
- దుర్గి పట్టణంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వెనక ఉన్న 42 సెంట్ల ప్రభుత్వ పోరంబోకు భూముల్ని పిన్నెల్లి అనుచరుడు మన్నెయ్య కబ్జా చేశాడు.
- దుర్గి మండలం కోలగుట్ల గ్రామంలో స్థానిక వీఆర్వో జీరయ్య సాయంతో ప్రభుత్వ పోరంబోకు భూముల్ని అనుచరుల పేరుతో రాయించాడు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీల భూములు కబ్జా

- వెల్దుర్తి గ్రామంలో మల్లు స్వామి అనే వైసీపీ నేతను అడ్డు పెట్టుకుని రైతులకు చెందిన 1500 ఎకరాల్లో పేర్లు మార్చి, గంటల వ్యవధిలో బ్యాంకుల నుండి రూ.70 కోట్ల రుణాలు పొంది, తిరిగి ఆ భూముల్ని రైతుల పేర్లతో మార్చాడు.
- వెల్దుర్తి మండలం, మందాది కావాగు సమీపంలో ఎస్సీలకు చెందిన పట్టా భూముల్ని పేర్లు మార్చి తాకట్టు పెట్టి రూ.10 కోట్లు రుణాలు తెచ్చుకున్నాడు.
- మాచవరం మండలం పిన్నెల్లి నల్లచెరువులో ఎస్సీ భూముల్లో అక్రమంగా మైనింగ్ చేస్తూ, అడ్డొచ్చిన ఎస్సీలపై దాడులకు తెగబడ్డాడు.

## ఇతరుల ఆస్తుల కబ్జాలు

- మాచర్ల పట్టణంలో ఆర్యవైశ్యులకు చెందిన బిల్డింగ్ పడగొడతానని బెదిరించి రూ.50 లక్షలు గుంజుకొన్నాడు.
  టీడీపీ ముఖ్య నేతకు చెందిన రూ.50 కోట్ల విలువైన పెట్రోల్ బంకు, పొలాలను బలవంతంగా లాక్కుని రూ.10 కోట్లు చేతిలో పెట్టి నియోజకవర్గం వదిలి పోవాలని బెదిరించాడు.
- మాచర్ల పట్టణంలో వీరమాచినేని సుభాష్ చంద్రబోస్కు చెందిన ఆస్పత్రిని, భూమిని కబ్జా చేశాడు.
- మాచర్లలోని దివ్య లాడ్జ్ యజమానిని కత్తులతో బెదిరించి అనుచరుల పేర రాయించుకున్నాడు.
- మాచర్ల మండలం పశువేముల పంచాయతీ పరిధిలో ఉన్న ఎకరానికి పైగా సుగాలీల భూమి, ఆ పక్కనే బీసీ వర్గీయులకు చెందిన 2 ఎకరాలను కబ్జా చేశాడు.

## బడుగు బలహీన వర్గాల ప్రజలపై పిన్నెల్లి దాడులు, అక్రమ కేసులు

- గుండ్లపాడులో టీడీపీ నేత తోట చంద్రయ్య హత్య తర్వాత కిరాయి హంతకులతో వైసీపీ నాయకుల్ని హత్య చేయించేందుకు ప్రయత్నిస్తున్నారన్న అభియోగం మోపి, చంద్రయ్య బంధువుల్ని అరెస్టు చేశారు.
- దుర్గి మండలం జంగమహేశ్వరపురంలో కంచర్ల జల్లయ్య యాదవ్ హత్య తర్వాత గ్రామంలో పోలీస్ పికెట్ కొనసాగుతుండగానే టీడీపీ నేతలపై దాడులు జరిగాయి.

2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక మాచర్ల నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలను గ్రామాల నుండి. తరిమేశారు. టీడీపీకి గట్టి పట్టున్న గ్రామాల్లో కట్టుబట్టలతో గ్రామాల నుండి తరిమారు.

- జంగమేశ్వరపాడులో 2020లో నూతన సంవత్సర వేడుకల ముసుగులో టీడీపీ శ్రేణులపై వైసీపీ వర్గీయులు దాడి, బెదిరింపుల కారణంగా 60 కుటుంబాలు ఊరు విడిచి వెళ్లిపోయాయి. గుండ్లపాడు నుండి కొన్ని కుటుంబాలు వెళ్లిపోయాయి. బంధుమిత్రులు చనిపోతే చూడదానికి కూడా సొంత గ్రామాలు రాకుండా ప్రాణభయంతో దూరంగా బ్రతకాల్సిన పరిస్థితులు కల్పించారు.

## పిన్నెల్లి పైశాచికం

- మాచర్ల మున్సిపల్ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు నామినేషన్ వేయనీయకుండా హింసాత్మకంగా అడ్డుకున్నారు.
- తాజాగా ఎన్నికల్లో పోలింగ్ బూత్ 202లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విచక్షణ కోల్పోయి, తన సహజ లక్షణమైన నేర సంస్కృతిలో భాగంగా ఈవీఎం మిషన్ ధ్వంసం చేశాడు. వారించిన పోలింగ్ ఏజెంట్ నంబూరి శేషగిరి రావు తల పగులగొట్టి హత్యా ప్రయత్నం చేశారు..
- ప్రతి స్టేషన్లోనూ పిన్నెల్లి మనుషులు ఇద్దరో, ముగ్గురో హోంగార్డులుగా పనిచేస్తుంటారు. స్టేషన్లో ఏం జరిగినా క్షణాల్లో పిన్నెల్లికి చేరవేసేస్తారు. వారిని చూసి సీఐ, డీఎస్పీలు కూడా భయపడాల్సిందే.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ తరపున నామినేషన్ వేద్దామనుకున్న కొందరు అభ్యర్థులకు పోలీసులే ఫోన్లు చేసి, పోటీ ఆలోచన మానుకోవాలని, లేకుంటే గంజాయి కేసులు పెడతామని బెదిరించారు.
- ఒక పోలీసు అధికారి, వైసీపీ వాళ్లపై టీడీపీ వాళ్లు ఎవరైనా స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేస్తే తీసుకోరు. ఫిర్యాదు చేసిన వాళ్లు వైసీపీలో చేరే వరకు వేధించడం, లేదా దాడులకు పాల్పడడం సాధారణంగా మారింది. పార్టీ మారిన వారిలో 85 శాతం ఇలా చేరినవారే.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో మాచర్ల మున్సిపాలిటీతో పాటు దుర్గి, కారంపూడి, రెంటచింతల, వెల్దుర్తి, మాచర్ల మండలాల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచి పదవులన్నీ వైసీపీ అభ్యర్థులకే ఏకగ్రీవమయ్యాయి. ఎమ్మెల్యే అనుచరులు ప్రత్యర్థి పార్టీల నాయకులను బెదిరించి, ఎవరూ నామినేషన్లు వేయకుండా బీభత్సం సృష్టించి ఎన్నికలను ఏకగ్రీవం చేసుకున్నారు.
- మున్సిపల్ ఎన్నికల సందర్భంగా టీడీపీ శ్రేణులకు అండగా నిలిచేందుకు మాచర్ల వెళ్లిన టీడీపీ నాయకులు బొండా ఉమామహేశ్వరరావు, బుద్దా వెంకన్న, హైకోర్టు అడ్వొకేట్ పారా కిషోర్ కారుపై పిన్నెల్లి ఆస్థాన రౌడీ తుర్కా కిషోర్ హత్యాయత్నం చేస్తే.. అతనికి ఏకంగా మాచర్ల మున్సిపల్ చైర్మన్ చేశారు. 20 నెలల పాటు ఆ పదవిలో కిషోర్ను అడ్డుపెట్టుకుని అనేక భూకబ్జాలు, సెటిల్మెంట్లకు పాల్పడ్డాడు. తర్వాత మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించారు.

- (మిగతా వివరాలు 11లో)

# నేడు రామోజీ సంస్మరణ సభ

## హాజరు కానున్న సీఎం చంద్రబాబు, పలువురు ప్రముఖులు | ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి

అమరావతి: రామోజీ గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు సంస్మరణ సభ విజయవాడ శివారు కానూరులో గురువారం రాష్ట్ర ప్రభుత్వ అధ్వర్యంలో జరగనుంది. ఈ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు ప్రముఖులు హాజరవుతున్నారు. ఈ సభను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. దాదాపు 7 వేల మంది ఆహ్వానితులు పాల్గొంటారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహా కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని వివరించారు. చలనచిత్ర, మీడియా, వ్యాపార, వాణిజ్య రంగాల ప్రముఖులు, రచయితలు సహా దేశంలోని నలుమూలల నుంచి వివిధ రంగాల నిష్ణాతులు పాల్గొంటారని తెలిపారు. సభ నిర్వహణ ఏర్పాట్లపై మంత్రుల కమిటీలోని కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, నిమ్మల రామానాయుడు వెలగపూడి సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. శాఖల వారీగా చేపడుతున్న ఏర్పాట్లను తెలుసుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని చర్యలు. తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ జి.సంపత్‌కుమార్ సభ ఏర్పాట్లను మంత్రులకు వివరించారు. ప్రధాన వేదిక, దాని ప్రాంగణంలో చేస్తున్న ఏర్పాట్లను, హాజరుకానున్న ప్రముఖులకు వసతి, రవాణా, ఇతర ఏర్పాట్లను. వివరించారు. రామోజీరావు జీవిత చరిత్రకు సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్‌తోపాటు ఆడియో, వీడియో ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.



రామోజీ సంస్మరణ సభలో పాల్గొనేందుకు వచ్చిన ఈనాడు ఎండీ సిహెచ్ కిరణ్, హిందూ దినపత్రిక చైర్మన్ ఎన్.రామ్‌లకు స్వాగతం పలుకుతున్న రాష్ట్ర సమాచార, ప్రజాసంబంధాల శాఖా మంత్రి కె.పార్థసారథి

### సభ ఏర్పాట్లపై సమీక్ష

రామోజీరావు సంస్మరణ సభ ఏర్పాట్లు వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. ఈ నెల 27వ తేదీన పెనమలూరు మండలం తాడిగడప- ఎనికేపాడు 100 అడుగుల రోడ్డులోని అనుమోలు గార్డెన్స్ లో నిర్వహించనున్న రామోజీ గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు సంస్మరణ సభ కార్యక్రమ ఏర్పాట్లపై శ్రీచైతన్య మహిళా జూనియర్ కళాశాల మీటింగ్ హాల్లో బుధవారం ఏఎస్ఎల్ (అడ్వాన్స్ సెక్యూరిటీ లైజనింగ్) సమావేశం నిర్వహించి సభ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామోజీరావు సంస్మరణ సభకు ముఖ్యమంత్రి ఈనెల 27వ తేదీ సాయంకాలం 4.30 చేరుకుని సా. 6:30 గంటల వరకు ఉంటారని తెలిపారు. అనంతరం నోవాటెల్ కు వెళతారని తెలిపారు.

దివంగత రామోజీరావు కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, మంత్రులు, వేదిక పైన ఉండే వివిఐపిల వాహనాల పార్కింగ్‌కు వేదిక పక్కనే సిద్ధార్థలో ఏ -1 పార్కింగ్ ఏర్పాటు చేశారు. పార్లమెంటు సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులకు ఎం-1 గ్యాలరీ ఏర్పాటు చేశారు. వీరికి చైతన్య మహిళ జూనియర్ కళాశాల ఆవరణలో ఎం 1 పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంటర్‌టైన్‌మెంట్, ఈనాడు గ్రూపు సంస్థల ప్రతినిధులు, జాతీయ మీడియాకు బి 1 గ్యాలరీ ఏర్పాటు చేయగా, వీరికి కృష్ణవేణి విద్యాసంస్థల ఆవరణలో బి1 పార్కింగ్ కేటాయించారు.

అధికారుల వాహనాలు, జనరల్ పబ్లిక్ (బస్సులు, ఇతరుల వాహనాలు) వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బెంజ్ సర్కిల్ వద్ద వాహన పాసు లేని వాటికి వీఆర్ సిద్ధార్థ లో పార్కింగ్ చేయాలని బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల్లో సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సాయంత్రం 4 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించాలన్నారు. ప్రధాన వేదిక వద్ద, పార్కింగ్ ప్రదేశాల్లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. సభ ఏర్పాట్లన్నీ బుధవారం సాయంత్రానికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

సీఎం భద్రత అధికారి జార్జ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రధాన వేదికకు చేరుకుని మార్గం కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సిటీ లిమిట్స్ లో ఉందని, ఈ రూట్ పరిశీలించామని, కార్యక్రమం రోజున వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎస్‌విడి ప్రసాద్, గన్నవరం డీఎస్పీ జయసూర్య, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ టీ. కస్తూరి, రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఉయ్యూరు, గుడివాడ రెవిన్యూ డివిజన్ల అధికారులు డి రాజు, పి పద్మావతి, గుడివాడ, వైఎస్సార్ తాడిగడప మున్సిపల్ కమిషనర్లు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి ముందు ఏపీ సీఆర్డీఏ కమిషనర్ కాటంనేని భాస్కర్, పెనమలూరు శాసనసభ్యుడు బోడే ప్రసాద్, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కృష్ణా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, సీఆర్డీఏ అదనపు కమిషనర్ అలీం బాషా, జీఏడీ, ప్రోటోకాల్, వివిధ శాఖల అధికారులతో కలసి సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.

# పిన్నెల్లి పాపం పండింది

(10వ పేజీ తరువాయి)

- 2022 డిసెంబర్ 16న మాచర్లలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం తెలపెట్టగా టీడీపీ నాయకులు, కార్యకర్తలపై పిన్నెల్లి అనుచరులు విరుచుకుపడి, బీభత్సం సృష్టించారు. మాచర్లను రణరంగంగా మార్చేశారు. బ్రహ్మారెడ్డి ఇల్లు, పార్టీ కార్యాలయం, టీడీపీ నాయకుల ఇళ్లకు నిప్పు పెట్టారు. అంత జరిగినా అప్పటి ఎస్పీ రవిశంకర్ రెడ్డి దాన్ని టీడీపీ నాయకుల తప్పుగానే చిత్రీకరించే ప్రయత్నం చేశారు.
- దుర్గి మండలం జంగమహేశ్వరపాడు గ్రామంలో టీడీపీ నాయకుడు అవుల కొండలు స్థానిక సంస్థల ఎన్నికలలో నామినేషన్ వేయడానికి ప్రయత్నిస్తే పిన్నెల్లి అనుచరుడు మన్నెయ్య మరియు అతని అనుచరులు దాడి చేశారు.
- మాచర్ల మండలం కంభంపాడు గ్రామంలో నామినేషన్ వేసేందుకు వెళ్తున్న టీడీపీ నేత దండు పెదవెంకయ్య అనే టిడిపి కార్యకర్తపై దాడి చేశారు.
- వెల్దుర్తి ఎంపీడీఓ కార్యాలయంలో పోలీసుల ఎదుటే వైసీపీ నాయకులు బొదలవీడు టీడీపీ యం.పి.టి.సి అభ్యర్థి నామినేషన్ పేపర్లను లాక్కుని చించేశారు.
- వెల్దుర్తిమండలం గొట్టిపాళ్లలో టీడీపీ నేతలు రాచ బోయిన బాబు, రవీంద్ర, శివరాజుపై వైసీపీ నేతలు గొడ్డలితో దాడికి దిగారు. ఒకరి కాలు నరికేశారు.
- రెంటచింతల టీడీపీ నేత సర్నా రెడ్డిని డీఎస్పీ కార్యాలయం సమీపంలోనే దాడికి తెగబడ్డారు.
- వెల్దుర్తిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సాధనాల నాగేంద్ర నామినేషన్ పత్రాలు లాక్కుని చించేశారు.
- మాచవరం మండలం కొత్తపాలెంలో టీడీపీకి ఓటేశారనే కక్షతో దళిత వాడపై దాడికి తెగబడ్డారు.
- పోలీసు హెచ్చరికలను బేఖాతర్‌చేస్తూ నామినేషన్ వేసేందుకు వెళ్లినవారి చేతుల్లో నుండి నామినేషన్ పత్రాలు లాక్కుని అధికారులు, వైసీపీ కార్యకర్తలు చించేశారు.
- మాచర్ల మండలం జమ్మలమడకలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి భయంతో ఊరు విడిచి వెళ్లిపోయింది.
- దుర్గి మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలుంటే ఒక్క స్థానానికీ నామినేషన్ వేయనీయలేదు.
- కారంపూడిలో 15 మండలాలుంటే కేవలం 10 మండలాల్లో నామినేషన్లు వేయకుండా దౌర్జన్యం చేశారు.
- టీడీపీ ఏజెంట్ చేరెడ్డి మంజుల నుదిటిపై గొడ్డలి తో నరికారు,మరో 10మందిపైనా దాడి చేశారు.
- పోలింగ్‌అనంతరం పిన్నెల్లి సోదరుడు వెంకట్రామి రెడ్డి కారంపూడిలో బీభత్సం సృష్టించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తల ఇళ్లపై దాడులు చేశారు. ఏజెంట్లుగా నిలబడిన వారిపై దాడి చేశారు.
- కారంపూడిలో కత్తులు, కర్రలు, రాడ్లు పట్టుకుని నడిరోడ్డుపై బీతావహ వాతావరణం సృష్టించారు.

### పిన్నెల్లి నేర వారసత్వం

- వెల్దుర్తి మండలం కల్లగుంత గ్రామానికి చెందిన భూస్వామి, పేదల పక్షాన నిలిచే నాయకుడు గల్ల నాగిరెడ్డిని అతని కుమారుడు వెంకట్రెడ్డిని పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి చిన్నాన్న పిన్నెల్లి సుందరరామిరెడ్డి హత్య చేసి, వారి ఆస్తుల్ని ఆక్రమించుకున్నారు. ఆ డబ్బుతోనే 1994 ఎన్నికల్లో పోటీ చేశాడు.
- ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తరఫున ప్రచారం చేసేందుకు వచ్చిన ఎన్టీఆర్ను అడ్డగించా రు. నియోజకవర్గంలో టీడీపీ ప్రచారం చేయకూ డదంటూ బాంబులు, కత్తులతో వీరంగం సృష్టించాడు.
- తెలుగుదేశం పార్టీ గెలవడంతో అసహనంతో టీడీపీ నేతల ఇళ్లపై దాడి చేయించాడు. నాగిరెడ్డి కుమార్తెను అత్యంత దారుణంగా హత్య చేశాడు.
- తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కర్రి పున్నారెడ్డి గెలిచాక పోలీసులు సుందర రామిరెడ్డిని అరెస్టు చేశారు.
- బెయిల్పై వచ్చిన సుందర రామిరెడ్డి పేదలపై దాడులు, భూ కబ్జాలకు తెగబడడంతో మాచర్ల లోని పెద్ద కాలువ వద్ద సుందర రామిరెడ్డిని నక్సలైట్లు తుపాకీతో కాల్చి హత్య చేశారు.
- పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పెదనాన్న లక్ష్మారెడ్డి 2004లో కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తూ, ఎన్నికల ప్రచారానికి వెళ్లగా.. మాచర్ల ప్రజలంతా తిరుగుబాటు చేశారు. కారం చల్లి నిరసన తెలిపారు.అసహనంతో ప్రజలపై దాడులకు తెగబడగా ప్రజలంతా ఏకమై చెట్టుకు కట్టేసి కొట్టారు.
- 2014లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యే అయ్యాక వెల్దుర్తి మండలం, కొత్తపుల్లాడిగూడెంకు చెందిన 100కి పైగా బీసీ (యాదవ) కుటుంబాలను బెదిరించి గ్రామం నుండి తరిమేశారు.
- వారి ఇళ్లపై వైసీపీ నేతలు దౌర్జన్యానికి దిగి, సామాన్లు పగులగొట్టారు.ఆస్తులధ్వంసం చేశారు.
- కొత్తపుల్లాడిగూడెం దాడుల్లో పాల్గొన్న వైసీపీ నేత, వెల్దుర్తి ఎంపీపీ పంగా వెంకటేశ్వర యాదవ్ను 2022లో పిన్నెల్లి ముఠానే హత్య చేసి,కనీసం శవం కూడా దొరక్కుండాచేశారు. వారం తర్వాత బూడిద చూపించారు. ఆ నెపాన్ని తెలుగుదేశం పార్టీకి చెందిన కల్లకుంట గ్రామానికి చెందిన గన్నెబోయిన లక్ష్మయ్య యాదవ్పై నెట్టి నలుగురు అన్నదమ్ముల్ని జైల్లో పెట్టారు.



చైతన్యరథం

# మాదకద్రవ్యాల రహితంగా రాష్ట్రాన్ని మారుస్తాం

**- హోం మంత్రి వంగలపూడి అనిత**



విశాఖపట్నం చైతన్యరథం: విశాఖలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ, మానవ అక్రమ రవాణా నిర్మూలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మాదకద్రవ్యాల నివారణ కోసం ర్యాలీని విశాఖ ఆర్కే బీచ్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హెూం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజులు భాగస్వాములైయ్యారు. ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం ధృడ నిశ్చయంతో ఉందని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా జరగకుండా చెక్‌పోస్టుల వద్ద కట్టడి చేస్తామన్నారు. డ్రగ్స్, మానవ అక్రమ రవాణాలపై పూర్తి నిఘా పెంచామన్నారు. గంజాయిని కట్టడి చేసే నార్కోటిక్ సెల్ ను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. పోలీసులు విధులలో చాలా కష్టపడుతున్నారని, విధి నిర్వహణలో ప్రాణాలు కూడా లెక్క చేయకుండా పని చేస్తున్నారని కొనియాడారు. ఇప్పుడు వారి సంక్షేమ కోసం ఆలోచించే ప్రభుత్వం వచ్చిందన్నారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు అందరు చేతులు కలపాలని హెూం మంత్రి అనిత తెలిపారు.

# వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థ సర్వనాశనం

**- మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**



గూడూరు (చైతన్యరథం): వైసీపీ పాలనలో నాడు నేడు పేరుతో విద్యావ్యవస్థను సర్వనాశనం చేశారని, చదువుకునే పిల్లలకు నాణ్యమైన పుస్తకాలు, బ్యాగులు వంటి పంపిణీలో అవినీతికి పాల్పడి దోచుకున్నారని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు మంత్రిగా నారా లోకేష్ వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని సునీల్ తెలిపారు. బుధవారం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఆయన స్థానిక టీడీపీ నేత శ్రీకాంత్ దాతృత్వంతో స్టడీ మెటీరియల్ విద్యార్థులకు అందజేశారు. అనంతరం గాంధీనగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో సునీల్ కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక నాయకులు విఘ్నేశ్వర స్వామి వారికి చేయించిన వెండి కిరీటాన్ని ఎమ్మెల్యే సునీల్ కుమార్ చేతుల మీదుగా దేవస్థానానికి అందజేశారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా సునీల్ కుమార్ విజయం సాధిస్తే స్థానిక నాయకులు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామని మొక్కుకోవడంతో సునీల్ కుమార్ చేతుల మీదగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నెలబల్లి భాస్కర్ రెడ్డి, గూడూరు మండలం పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు, సురేంద్ర, పెంచలయ్య, రమేష్ రెడ్డి, ఉదయ్, వెంకట కృష్ణయ్య, పటాస్ శివ, శ్రీ వర్ధన్ రెడ్డి, గుండాల లీలావతి, గుండాల భారతి,శివకుమార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది పేర్కొన్న ఫోన్‌నెంబర్‌కు వాట్సయాప్, లేదా ఈ-మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఫోన్ నెంబర్ +91 9618727040, ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

# 18వ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు టీడీపీ ఎంపీల అభినందనలు

నెల్లూరు చైతన్యరథం: 18వ లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికైన ఓంబిర్లాకు టీడీపీ ఎంపీలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఓం బిర్లా వరుసగా రెండోసారి స్పీకర్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్‌లోని స్పీకర్ చాంబర్‌లో ఓంబిర్లాను కలిసిన విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, తదితర ఎంపీలు కలసి అభినందనలు తెలియజేశారు. ఎంతో అనుభవం ఉన్న ఓంబిర్లా స్పీకర్‌గా ఎన్నికవడం సంతోషంగా ఉందన్నారు. సభ సజావుగా, సమర్థవంతంగా నడిపేందుకు తప్పకుండా ఆయన కృషి చేస్తారని ఆకాంక్షించారు.



# జులై 1నుండి ఇంటి వద్దకే సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ

**- ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి**



పీలేరు చైతన్యరథం : జులై 1వ తేదీ నుండి సామాజిక భద్రత పెన్షన్ అర్హులైన వారి ఇంటివద్దకే పంపిణీ కార్యక్రమం చేపడతామని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన అసెంబ్లీలో శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తమ స్వగ్రామం నగిరిపల్లె కు రావడంతో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు నల్లారి అభిమానులు ఘన స్వాగతం పలికారు. పీలేరు నియోజకవర్గ ప్రజలు,కార్యకర్తలు, పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురావడంతో సానుకూలంగా స్పందించారు.

ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి కొత్త ప్రభుత్వం కొలువు దీరడంతో వృద్ధులు, వితంతువులకు "ఎన్టీఆర్ భరోసా" పేరుతో ఏప్రిల్, మే, జూన్, మూడు నెలలకు మూడువేలు, జులై నెల నాలుగు వేలు మొత్తం రూ.7,000 రూపాయలతో పాటు నూతన పాస్ బుక్ కూడా అందజేస్తామని, గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బంది ద్వారా అందజేయడం జరుగుతుందని సూచించారు. ఆగస్టు 1 నుండి యథావిధిగా నాలుగు వేలు పెన్షన్ వస్తుందని అన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలుకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేస్తామని అన్నారు.

# పాఠశాలను పునః ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిమూలం



సత్యవేడు చైతన్యరథం: కెవిబి పురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామాంజులు నాయుడు తిరుపతి పార్లమెంటు రైతు అధ్యక్షులు కనుపర్తి గోపీనాథ్ రెడ్డి పిలుపు మేరకు కెవిబి పుర మండలం కళత్తూరు పంచాయతీలో ఎస్ ఎల్ పురం గ్రామం నందు మండల విద్యశాఖాధికారి లక్ష్మీపతి రవికుమార్ ఆధ్వర్యంలో గతప్రభుత్వంలో మూసి వేసిన పాఠశాలను పున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు లాంటి విజన్ ఉన్న నాయకుడు ఇంతవరకు రాజకీయంలో చూడలేదని అని కోనేటి ఆదిమూలం తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టడం సంతోషం త్వరలో కాళీఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామాంజులు నాయుడు తిరుపతి పార్లమెంటు రైతు అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డి రాష్ట్ర బీసీ కార్యదర్శి మునిస్వామి యాదవ్ నాయకులు కిషోర్ కుమార్ రెడ్డి తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి ఆవసరం సురేష్ రెడ్డి సత్యవేడు నియోజకవర్గం యస్ సి సెల్ అధ్యక్షులు సాదు నియోజకవర్గం యువత అధ్యక్షులు లక్ష్మీపతి రాజు పాలె ఏకరి సంఘం కన్వీనర్ వెంకటక్రిష్ణయ్య జనసేన అధ్యక్షులు థామస్ బిజెపి కేవీపీ పురం మండల అధ్యక్షుడు పీఎం శేఖర్ యాదవ్ ప్రొఫెషనల్ వింగ్ కన్వీనర్ కందస్వామి సురుటుపల్లి ప్రత్యేక ఆహ్వానితులు సుబ్బారెడ్డి మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి వాణిజ్య విభాగం అధ్యక్షులు చంద్రయ్య నాయుడు మండల మహిళా అధ్యక్షురాలు పావని బూత్ ఇన్‌ఛార్జ్ మధు యాదవ్ ఎస్ఎల్ పురం బూత్ ఇన్చార్జి వెంకటేశ్వర్లు వెంకట రెడ్డి బంగారయ్య ఎస్ ఎల్ పురం గ్రామ తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కులు చెల్లించుకున్న ప్రజాప్రతినిధులు

**- కూటమి విజయంతో రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని వెల్లడి**



కొత్తవలస (చైతన్యరథం): ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అత్యధిక మెజారిటీ సాధించడంతో శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిన విజయ్ కుమార్ వల్లూరి జయప్రకాశ్ నారాయణ వేగి పరమేశ్వరరావులతో పాటు పలువురు టీడీపీ నేతలు మండలంలోని చింతలపాలెం గ్రామంలోని కాలభైరవస్వామిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఆలయ అధికారులతో పాటు గ్రామ సర్పంచ్ మాకెన నవీన్ పాత్రుడు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు రాష్ట్రంలో ప్రజా పరిపాలన మొదలైందని, ఇకపై రాష్ట్రానికి అంత మంచే జరుగుతుందని రాష్ట్రం అభివృద్ధిలో పయనించడం ఖాయమని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస మండలం మాజీ జెడ్పిటిసి కోళ్ల శ్రీను, విశాఖ పార్లమెంట్ వెలమ సాధికార సంస్థ కన్వీనర్ లాలం అర్జున్ రావు,మండల ఉపాధ్యక్షులు యల్లపు సూరిబాబు,క్లస్టర్ ఇంచార్జ్ పొట్నూరు వెంకట రత్నాజీ,విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు లంక శ్రీను, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు కోరుమిల్లి ఉపేంద్ర, నక్కరాజు చిన్న రాము, తుమికాపల్లి మాజీ సర్పంచ్ పిల్లా అప్పలరాజు, ఒమ్మి వరప్రసాద్, కొత్తవలస మండల తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడుని విజయవాడలోని తన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి ముచ్చటించి అభినందనలు తెలియజేసిన కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, అయన కుమారుడు కొనకళ్ళ కిరణ్ గణపతి, యార్లగడ్డ సీతారామయ్య.

# పల్నాడు జిల్లాలో తాగునీటి చెరువులు నింపాలి

- శాశ్వత త్రాగునీటి పథకం చేపడతాం
- సింగర చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు
- ఫిల్టర్ బెడ్లు, లీకేజీ మరమ్మత్తులు చేసి శుద్ధ త్రాగునీరు అందించాలి



వినుకొండ (చైతన్యరథం): పల్నాడు జిల్లాలోని త్రాగునీటి చెరువులను సాగర్ జనాలతో నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. వినుకొండ పట్టణానికి త్రాగునీరు సరఫరా చేసే సింగర చెరువును బుధవారం ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువులో నీటిమట్టం తగ్గుతుందని, చెరువులో ఉన్న నీరు నెల రోజులు వస్తాయని, సాగర్ కుడి కాలువ ద్వారా త్రాగునీరు విడుదల చేసి చెరువులు నింపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడటం జరిగిందన్నారు. కృష్ణ రివర్ బోర్డు తో మాట్లాడి త్వరలో చెరువులకు త్రాగునీరు సరఫరా చేయిస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది అన్నారు. ఫిల్టర్ బెడ్లు శుభ్రంగా లేకపోవడం, లీకేజీ ఉండటం వలన కలుషిత నీరు సరఫరా జరుగుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఫిల్టర్ బెడ్లు శుభ్రం చేసి, లీకేజీ మరమ్మత్తులు చేపట్టి శుద్ధమైన త్రాగునీటిని ప్రజలకు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. మరమ్మత్తులకు ఒక రోజు నీటి సరఫరా నిలిపి వేసి పనులు పూర్తి చేస్తామని మున్సిపల్ అధికారులు చెప్పడం జరిగిందని ప్రజలు గమనించవలసిందిగా కోరారు. టీడీపీ హయాంలో పట్టణానికి శాశ్వత త్రాగునీటి పరిష్కారానికి 161 కోట్లు నిధులను కేంద్రం నుండి తీసుకొస్తే ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. 70 శాతం కేంద్రం నిధులు ఇస్తే 30% రాష్ట్ర వాటా చెల్లిస్తే శాశ్వతంగా త్రాగునీటి సమస్య పరిష్కారం అయ్యేదని, నాడు ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన రాష్ట్రవ్యాప్తంగా 3 వేల కోట్లు త్రాగునీటి పథకం నిధులు నిలిచిపోయాయన్నారు. తిరిగి ప్రజలు మాకు అవకాశం ఇచ్చారని, మూడేళ్లలో వినుకొండ పట్టణానికి శాశ్వత త్రాగునీటి పథకాన్ని పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే చెరువుకు వెనుక భాగంలో ఉన్న చెరువును శుభ్రం చేసి, చెరువు మట్టాన్ని పెంచి త్రాగునీటిని నింపేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, 32 వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, జనసేన నాయకులు నిశంకర్రావు శ్రీనివాసరావు, నాగశ్రీను రాయల్, మున్సిపల్ కమిషనర్, డి ఈ అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ధర్మవరం పట్టణంలోని 40వార్డుల్లోని సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు



- పలు సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పరిటాల శ్రీరామ్

ధర్మవరం (చైతన్యరథం): పట్టణంలోని 40వార్డుల్లో సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు పడుతున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చాక ఆ పార్టీల నేతలు ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా ధర్మవరం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులుతో కలసి ధర్మవరం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్, ఇతర అధికారుల దృష్టికి సమస్యలు తీసుకెళ్లారు. ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయి... వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఎక్కడెక్కడ ఏ ఏ సమస్యలు ఉన్నాయన్నది శ్రీరామ్ అధికారులకు తెలిపారు. ముఖ్యంగా చెత్త ఎక్కడపడితే అక్కడ వేయడం, డస్ట్ బిన్లు నిండినా వాటిలో చెత్త తీసుకెళ్లకపోవడం, అలాగే డ్రైనేజీ సమస్యలతో పాటు తక్షణమే పరిష్కరించాల్సిన వాటి మీద చర్చించారు. రేపటి నుంచే వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ముందుగా అన్ని కాలనీల్లో సమస్యలు గుర్తించామని.. వాటిని పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. ధర్మవరం పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మారుస్తామని శ్రీరామ్ అన్నారు.

# మా ఉద్యోగాలను క్రమబద్ధీకరించండి

- ఎమ్మెల్యే పరిటాల సునీతకు కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగుల విజ్ఞప్తి
- పరిటాల సునీతను కలిసేందుకు పెద్ద ఎత్తున జనం
- వెంకటాపురంలో సందడిగా మారిన వాతావరణం



రాప్తాడు (చైతన్యరథం): గత కొన్నేళ్లుగా కాంట్రాక్టు ప్రాతిపదికన, తక్కువ వేతనాలతో పని చేస్తున్న తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. రామగిరి మండలం వెంకటాపురంలో సునీతను కలిసేందుకు ఉద్యోగులు, సిబ్బంది, అనధికారులు, సామాన్య ప్రజలు, టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆమెకు పుష్పగుచ్చాలు, శాలువాలు వేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు కూడా సునీతను కలిసి తమ సమస్యల్ని విన్నవించారు. రాష్ట్ర వ్యాప్తంగా 352 కె.జి.బి.వి. పాఠశాలల్లో పనిచేయుచున్న 4594 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేసారు. ఉమ్మడి రాష్ట్రాలలో 2005వ సంవత్సరము నుండి బాలికల విద్య కొరకు ఏర్పాటు చేసిన మొత్తం 352 పాఠశాలల్లో 4594 మంది కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్నారన్నారు. గతంలో త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ, రోస్టర్ ప్రాతిపదికన కాంట్రాక్టు పద్ధతిలో మా నియామకాలు చేపట్టారన్నారు. ఆ తర్వాత పలు జి.ఓ.ల ద్వారా మినిమమ్ టైమ్ స్కేల్ అమలు పరిచారన్నారు. ఈ జీవోల ప్రకారం తమను కూడా చేర్చినప్పటికీ మినిమమ్ టైమ్ స్కేల్ ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. అందుకే తమకు ఎంటీఎం ఇవ్వడంతో పాటు ఉద్యోగాలను కూడా క్రమబద్ధీకరించాలన్నారు. దీనిపై ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించారు. మీ సమస్యను సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనే టీడీపీ లక్ష్యం

- పిల్లల ప్రవర్తనలో అనుమానస్పద మార్పులు ఉంటే దయచేసి పోలీసులకు తెలపండి
- అధికారులతో ఫోను ద్వారా సంపద్రించిన ఎమ్మెల్యే పులివర్తి నాని
- కుప్పం పర్యటనలో ముఖ్యమంత్రి వెంట చంద్రగిరి ఎమ్మెల్యే



చంద్రగిరి (చైతన్యరథం): పిల్లలలో అనుకోని అనుమానస్పద మార్పులు ఉంటే దయచేసి పోలీసులకు తెలపాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా మాదకద్రవ్య వ్యతిరేక నవ సమాజ నిర్మాణం చేపడుదామని, గ్రామీణ యువత మాదక ద్రవ్యాల భారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఇందుకోసం యువతకు అవగాహన కల్పించాలని కుప్పం ముఖ్యమంత్రి పర్యటనలో వున్న ఎమ్మెల్యే పులివర్తి నాని సెల్ ఫోన్ ద్వారా అధికారులను కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వినియోగం వ్యసనంగా మారి పలు రకాల నేరాలకు దారీ తీస్తున్నందున యువత వాటి వినియోగానికి దూరంగా ఉండటం శ్రేయస్కరమని తెలిపారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాల వినియోగించే వారు అనారోగ్యం పాలై జీవితాలను నాశనం చేసుకుంటే, వారిని నమ్ముకున్న కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉన్నందున యువత భాధ్యత గల నడవడిక, మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

గత పాలకులు చేసిన స్వార్థపూరిత కార్యక్రమాల వలన యువత భవిష్యత్తు మత్తు పదార్థాలతో అంధకారంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకునే చర్యలకు తెలుగుదేశం పార్టీ పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. చంద్రగిరిని మత్తు పదార్థాల రహిత నియోజకవర్గం తీర్చిదిద్దటానికి అందరూ కృషి చేద్దామన్నారు. ఇందుకోసం పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

# ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న వైసీపీ దుర్మార్గ విధానాలు

- కూటమి ప్రభుత్వం వాటిని పెకళించేస్తోందన్న ఎమ్మెల్యే బడేటి చంటి
- ప్రజలకు అన్యాయం జరిగితే సహించం



ఏలూరు (చైతన్యరథం): వైసీపీ దుర్మార్గ విధానాలు అనేకం ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని, వాటన్నింటినీ కూటమి ప్రభుత్వం కూకటివేళ్ళతో పెకళించే స్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ప్రజలకు జరిగే అన్యాయాన్ని ఏ మాత్రం సహించబోమని ఆయన కుండ బద్దలుగొట్టారు. ఏలూరు ఎఎస్ఆర్ స్టేడియం సమీపంలో ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా నిర్మించిన వైసీపీ జిల్లా కార్యాలయ భవనాన్ని ఏలూరు నగర పాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకట కృష్ణతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసి దాన్ని తమకు లబ్దిగా మార్చుకోవడంలో వైసిపి నాయకులు సిద్ధహస్తులని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి కార్యాలయాల పేరిట ఆ పార్టీ నేతలు అక్రమ ప్యాలెస్‌లు కట్టుకోవడమే దానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఏలూరులో గతంలో ఇతరులకు కేటాయించిన స్థలాన్ని గత వైసిపి పాలకులు అక్రమంగా తమకు బదలాయింపు చేసుకున్నారని, ఇది ఎంతమాత్రం చెల్లదని అన్నారు. వైసీపీ పాలకులు, నేతలు తమ ఆగడాలతో అధికార దుర్వినియోగానికి కూడా కారకులయ్యారని మండిపడ్డారు. దాదాపు 30 యేళ్ళకు పైబడి కార్యాలయ స్థలాన్ని లీజుకు తీసుకున్నట్లుగా సృష్టించారని, అయితే అందుకు సంబంధించి గతంలో ఎటువంటి చెల్లింపులు చేయలేదన్నారు. ఇప్పుడు హడావుడిగా 12లక్షల రూపాయలు ఇచ్చి దాన్ని అధికారికం చేయాలని చూస్తున్నారని, ఇది ఎంతమాత్రం సాధ్యం కాదని ఆయన వెల్లడించారు. కోర్టులో ఉన్న భూమిని లీజుకు ఇవ్వడంలో పలువురు జిల్లా అధికారులు, ఇతరులు ఉన్నారని తమ దృష్టికి వచ్చిందని, దీనిపై కూడా చర్యలు చేపడతామని హెచ్చరించారు. ప్రస్తుతం వైసీపీ కార్యాలయంగా నిర్మించిన భవనంలో ఉడా కార్యాలయం, లేదా ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నీరు చెట్టు బకాయిలు
# పెండింగ్‌లో పెట్టడం దుర్మార్గం

- ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల
- నీరు చెట్టు పెండింగ్ బిల్లులపై సమగ్ర నివేదిక సమర్పించిన ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు



విజయవాడ (చైతన్యరథం): 2014-2019మధ్య నీరు చెట్టులో గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఉమ్మడి 13 జిల్లాలో అన్ని రకాల అనుమతులతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు చేసిన పనులకు సంబంధించి వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా బిల్లులు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టడం దుర్మార్గం అని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. నీరు చెట్టు పెండింగ్ బిల్లులపై రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నీరు చెట్టు పెండింగ్ బిల్లుల గ్రీవెన్స్ సెల్ బాధ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకటగోపాలకృష్ణారావు సచివాలయంలోని జలవనురుల శాఖ కార్యాలయంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిర్మల రామానాయుడును కలిసి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించారు. ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... గత తెలుగుదేశం ప్రభుత్వంలో అన్ని రకాల అనుమతులు ఇచ్చి జీవో నెంబర్ 187 ద్వారా నీరు చెట్టు పథకంలో చెరువుల పూడికతీత, కాలువల పూడికతీత, చెక్ డ్యాముల నిర్మాణం, పంట కుంటల నిర్మాణం తదితర నీటి సంరక్షణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి 13 జిల్లాలలోని రైతులు, నీటి సంఘాల ప్రతినిధులు 18,544 పనులను రూ.1,303 కోట్లతో పూర్తిచేసి సి.ఎఫ్.ఎం.ఎస్ టోకెన్ పడిన తరువాత బిల్లుల కోసం వేచి చూస్తున్న సమయంలో 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రకరకాల మెమోలతో కక్ష సాధింపు చర్యలు చేసి నిలుపుదల చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు 2021లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నీరు చెట్టు పెండింగ్ బిల్లుల ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేసి బకాయిలు ఉన్న రైతులను సమన్వయం చేసి గత వైసీపీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో పనులు చేసిన రైతులు, నీటి సంఘాల ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంపై బిల్లులు చెల్లించమని హైకోర్టులో 9,391 రిట్ పిటిషన్లు వేయటం జరిగిందని తెలిపారు.

రాష్ట్ర గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో మరలా 6,625 మంది రైతులు కోర్టు ధిక్కరణ పిటిషన్లు వేయగా 2022 మార్చి నుంచి 2024 ఏప్రిల్ వరకు గత ప్రభుత్వం గతి లేని స్థితిలో 20 జీ.వోలు ఇచ్చి రైతులకు రూ.968 కోట్లు చెల్లించిందని ఇంకనూ రైతులకు రూ.427 కోట్లు చెల్లించాలని మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ (బాపట్ల జిల్లా),గోదావరి పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ పొత్తూరి రామాంజనేయ రాజు (పశ్చిమగోదావరి జిల్లా),కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (కృష్ణాజిల్లా), నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ యనమద్ది పుల్లయ్య చౌదరి (ఎన్టీఆర్ జిల్లా), కోనం రిజర్వాయర్ ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ గండి ముసలి నాయుడు (అనకాపల్లి జిల్లా)తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు అండగా ఉందాం... రాష్ట్రాన్ని గాడిలో పెడదాం

- టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చిన మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో గత ఐదేళ్లుగా వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి కనుసన్నల్లో వేలకోట్ల ప్రకృతి సంపద దోచేశారని టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ఆరోపించారు. పేదల ఇళ్ల నిర్మాణంలో కూడా వైసీపీ నేతలు కోట్ల రూపాయలు దోచేశారన్నారు. అధికారం అడ్డుపెట్టుకొని పనులు చేయకుండానే రాష్ట్రాదులో బిల్లులు చెల్లింపులు చేసారని, పేదల నిర్మాణ సామాగ్రి పెద్దలు కొట్టేశారన్నారు. వేలాది సిమెంటు బస్తాలు, వందల టన్నుల ఇనుము స్వాహా చేశారని పేర్కొన్నారు. ఇళ్లు మంజూరు కానీ వారి పేరుతో సైతం అడ్డగోలుగా దోపిడీ చేసిన నేతలపై ప్రభుత్వం చర్యలు తీసుకొని లబ్ధిదారులకు న్యాయం చేస్తుందన్నారు. పుర, నగర పాలక సంస్థలకు ఆర్థిక సంఘం ఇచ్చిన నిధులను వాడేసుకున్నారని ఆరోపించారు. కేంద్రం ఆదేశాలు బేఖాతర్ చేసి, మార్గదర్శకాలకు విరుద్ధంగా బరితెగించారన్నారు. ప్రారంభానికి నోచుకోక ఎక్కడికక్కడ పనులు నిలిచిపోయినాయన్నారు. పట్టణ ప్రజలను ముంచి, రూ. 2,214 కోట్లు దారి మళ్లించిన జగన్ గుట్టురట్టయిందన్నారు. నెల్లూరులో 800 కోట్ల క్వార్ట్ బలవంతంగా తరలించారని బాధితుడు ఫిర్యాదు చేస్తే కోర్టు స్టేలు.. ఆర్కియాలజీ శాఖ ఆదేశాలను ధిక్కరించాయని, ఐదేళ్లలో జరిగిన అడ్డగోలు దోపిడీపై విచారణ చేయాలన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకుని ప్రజాధనాన్ని రాష్ట్ర ఖజానాకు జమ చేయాలన్నారు. ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఐదు సంతకాలకు క్యాబినెట్లో ఆమోదముద్ర వేసారని, అప్పులు, అక్రమాలపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేస్తామన్నారు. ఇకపై పట్టాదార్ పాస్ పుస్తకాలు రాజముద్రతో వస్తాయని, రాష్ట్రవ్యాప్తంగా 183 అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామన్నారు. ఐదేళ్ళలో వైయస్ జగన్ ఖజానా ఖాళీచేశారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎంత కష్టమైనా రాష్ట్రాన్ని గాడిలో పెట్టే బాధ్యత తీసుకున్న చంద్రబాబుకి అండగా ఉందామన్నారు.

# అనువుగాని చోట అధికుల మనరాదు... జగన్‌రెడ్డీ

- సభలో వైసీపీకి ప్రతిపక్ష హెూదా లేదు.. అందుకే సీఎం తర్వాత మంత్రులు ప్రమాణం చేశారు
- అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడటం దారుణం
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): 'అనువుగాని చోట అధికుల మనరాదు.... కొంచెముండుటెల్ల కొదువగాదు' అనే వేమన సతకం గురించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తెలుసుకుంటే బాగుంటుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ సూచించారు. మనకు అనుకూలంకాని ప్రదేశంలో గొప్పవారమని చెప్పుకోవడం సరికాదనే విషయం జగన్‌రెడ్డి గ్రహించాలన్నారు. అసెంబ్లీ వ్యహారాలకు సంబంధించిన నిబంధనలు పాటించుకుండా తనకు ప్రతిపక్షహెూదా కావాలంటూ వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లేఖ రాయడం విడ్డూరంగా ఉందని అన్నారు. అసెంబ్లీ రూల్‌బుక్‌ను చదువుకుని రావాలని, స్పీకర్‌కు జగన్ రాసిన లేఖ రిక్వస్ట్‌లా లేదని, బెదిరించినట్లుగా ఉందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో 175 సీట్లకు పోటీ చేసి కేవలం 11 సీట్లు మాత్రమే గెలుచుకున్న వైసీపీకి సభలో ప్రతిపక్షహెూదా కూడా ఉండదని, కనీసం 10 శాతం సీట్లు సాధిస్తేనే ప్రతిపక్ష హెూదా ఉంటుందనే విషయంపై జగన్ నాలుక మడతేయడం అతనిలో మూర?త్వానికి నిదర్శనమన్నారు. గతంలో ఇదే అసెంబ్లీలో టీడీపీకి సంఖ్యా బలంలేదని, మరో ఐదుగురిని తమ పార్టీలోకి లాగేసుకుంటే ప్రతిపక్షహెూదా కూడా టీడీపీకి ఉండబోదని ఊకదంపుడు ప్రసంగం చేసిన జగన్‌రెడ్డి... నేడు ప్రతిపక్షహెూదాకు కావాల్సిన 18 సీట్లు కూడా సాధించలేకపోయినా... సభలో మాత్రం ప్రతిపక్షహెూదా కావాలంటూ స్పీకర్‌కు లేఖలు రాయడం వింతగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా... ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడటం దారుణమన్నారు. తనను తన పార్టీ శాసనసభ్యులు 10 మంది కలిసి నాయకుడిగా ఎన్ను కొన్నట్లు ప్రోటెమ్ స్పీకర్‌కు లేఖ ఇవ్వాలి కదా? ఆ లేఖ ఇవ్వనప్పుడు జగన్‌ను వైసీపీ లెజిస్లేచర్ పార్టీ నాయకుడని ప్రోటెమ్‌స్పీకర్ ఎలా గుర్తిస్తారు?అని మోహనకృష్ణ ప్రశ్నించారు. గతంలో ముఖ్యమంత్రిగా పదవి నిర్వహించారు కాబట్టి కూటమి ప్రభుత్వం మంత్రుల ప్రమాణం అనంతరం ప్రమాణం చేసేందుకు జగన్‌కు అవకాశం ఇచ్చారని, ఇది గౌరవించడం కాదా? అని నిలదీశారు. జగన్‌కు నిజంగా ప్రజల సమస్యలపై సభలో సమర్థవంతంగా చర్చించాలనే పట్టుదల ఉంటే ఎక్కడ, ఏవిధంగా కూర్చున్నాం... అనేది ముఖ్యంకాదని, గతంలో కమ్యూనిస్టులు, ఇండిపెండెట్లు ఎటువంటి హెూదాలేకున్నా సమర్థవంతంగా తమబాధ్యతలను నిర్వహించి ఉత్తమ సభ్యులుగా పేరుపొందారనే విషయాన్ని మరచిపోరాదన్నారు.

ప్రతిపక్షహెూదా లేనిదే ప్రజాసమస్యలు చర్చించలేరా? అడుగడుగునా అతివిశ్వాసంతో కూడిన ఆత్మన్యూనతతో వ్యవహరించే జగన్... ప్రతిసారి తన అజ్ఞానాన్ని బయటపెట్టుకొంటూ నవ్వులపాలౌతున్నారని అన్నారు. అధికారం కోల్పోయినప్పటికి ఇంకా జగన్‌లోని అహంభావం ఏమాత్రం పోలేదని, అధికారమే పరమావధిగా కళ్లుమూసుకుని ప్రవర్తించిన తీరుకు జనం గట్టిగా బుద్ధి చెప్పారని అన్నారు. వాస్తవాలు గ్రహించకుండా ఇలానే ప్రవర్తిస్తే భవిష్యత్తులో వైసీపీకి ఆ 11 సీట్లు కూడా ప్రజలు ఇచ్చే పరిస్థితి ఉండదని మన్నవ మోహనకృష్ణ హెచ్చరించారు.

## ఆశయసాధనకు అందరూ సహకరించాలి

- ప్రజలు, కార్యకర్తలకు ఎమ్మెల్యే వేగుళ్ళ పిలుపు



మండపేట (చైతన్యరథం): టిడ్కో సముదాయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతానన్న తన ఆశయానికి అధికారులతో పాటు తన అభిమానులు, కూటమి శ్రేణులు, పట్టణ ప్రజలు సహకరించాలని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రతి బ్లాక్ వద్ద కావాల్సినంత ఖాళి స్థలం వుందన్నారు. మొన్నటి వరకు ఇవి అడవిని తలపించేలా వుండగా వాటన్నింటినీ శుభ్రం చేయించడం జరుగుతుందన్నారు. ఈ ఖాళీ స్థలాల్లో పూలు, పండ్ల మొక్కలతో పాటు ఆకు కూరలు, కూరగాయలు వంటివి పండించుకుంటే అటూ అపార్ట్మెంట్ వాసులకు కూరగాయలు లభించడంతో పాటు వీటి కారణంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలు, మొక్కలు ఏర్పాటు చేసేందుకు ప్రజలు ముందుకు రావాలని కోరారు.

## ప్రతిపక్ష హోదా అడగటం సిగ్గుచేటు

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపాటు



అమరావతి (చైతన్యరథం): మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 175 స్థానాలకు పోటీ చేసిన వైసీపీ కేవలం 11 స్థానాలు మాత్రమే గెలుచుకుని ప్రతిపక్షహెూదాకు ఆమడ దూరంలో ఉన్నప్పటికి ఆ పార్టీ అధినేత తనకు శాసనసభలో ప్రతిపక్ష హెూదా కావాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి లేఖ రాయడం సిగ్గుచేటని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపడ్డారు. శాసనసభ వ్యవహారాలపై కనీసం పరిజ్ఞానం లేనట్లుగా ప్రతిపక్ష హెూదా కల్పించాలని లేఖలు రావడం అతనిలోని పెత్తందారుడి లక్షణాలను బహిర్గతం చేసిందన్నారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేత కాదని... ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి ఫ్లోర్ లీడర్ మాత్రమేనని తెలిపారు. ప్రతిపక్ష హెూదాకు 10 శాతం సీట్లు ఉండాలనే నిబంధన ఎక్కడా లేదంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లేఖ రాసి వితండ వాదనం చేయడం దారుణమన్నారు. గతంలో ఇదే అసెంబ్లీలో టీడీపీకి 23 మంది మాత్రమే సభ్యులు ఉన్నారని వారిలో నుంచి 5 మందిని మనవైపు లాగేస్తే టీడీపీకి ప్రతిపక్షహెూదా కూడా ఉండదని వ్యాఖ్యానించిన జగన్... ప్రతిపక్షంలోని రాగానే నాలుక మడతేశారని మండిపడ్డారు.

వైసీపీకి ప్రతిపక్షహెూదా లేకపోయినప్పటికి కూటమి ప్రభుత్వం మంత్రులు ప్రమాణం చేసిన అనంతరం జగన్‌కు ప్రమాణం చేసే అవకాశం కల్పించారని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా వ్యవహరించిన వైసీపీ నేతలు... ఇప్పుడు విలువలు, సంప్రదాయాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో అనేక అరాచకాలు సృష్టించిన వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఇకనైనా తమ ప్రవర్తనను మార్చుకుని ప్రజా సమస్యలపై దృష్టిసారిస్తే బాగుటుందని పాతర్ల రమేష్ హితవు పలికారు. గుంటూరు జిల్లా, పట్టిచెరుకూరు నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు రెచ్చిపోయి ప్రవర్తిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని పాతర్ల రమేష్ కోరారు. రాత్రివేళల్లో కొంతమంది వైసీపీ కార్యకర్తలు గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోని టీడీపీ సానుభూతిపరులపై దాడులకు తెగబడుతూ అరాచకం సృష్టిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఓటమి భయంతో కొంతమంది వైసీపీ నాయకులు టీడీపీ నేతలను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని, సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి పోలీసుల గస్తీని పెంచాలని పాతర్ల కోరారు.

# లోక్‌సభ స్పీకర్‌గా రెండోసారి ఓం బిర్లా



- మూజువాణి ఓటుతో విజయం
- ఎన్నికల్లో గెలిచి చరిత్ర సృష్టించారన్న ప్రధాని మోదీ
- విపక్షాల గళాన్ని అనుమతించాలన్న రాహుల్ గాంధీ

ఢిల్లీ: లోక్‌సభ స్పీకర్‌గా భాజపా ఎంపీ ఓం బిర్లా వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన ఎన్నికలో ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై ఆయన విజయం సాధించారు. బుధవారం జరిగిన ఓటింగ్‌లో ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై ఓం బిర్లా గెలుపొందారు. మూజువాణీ ఓటుతో ఓంబిర్లా విజయం సాధించినట్లు ప్రొటెం స్పీకర్ బర్తృహరి మహతాబ్ ప్రకటించారు. సభ ప్రారంభం కాగానే ఎన్డీయే కూటమి తరఫున లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా పేరును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదిస్తూ సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని రాజ్‌నాథ్ సింగ్ సహా మంత్రులు, ఎన్డీయే ఎంపీలు బలపరిచారు. మరోవైపు ఇండియా కూటమి తరఫున కె.సురేశ్ పేరును శివసేన (యుబిటి) ఎంపీ అరవింద్ సావంత్ తీర్మానం చేశారు. దీన్ని పలువురు విపక్ష ఎంపీలు బలపర్చారు. అనంతరం స్పీకర్ పదవికి ఎన్నిక చేపట్టారు. మూజువాణీ ఓటుతో చేపట్టిన ఈ ఎన్నిక ప్రక్రియలో ఓం బిర్లా విజేతగా నిలిచారు.

ఈ సందర్భంగా ఓం బిర్లాకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు స్పీకర్‌గా ఆయన కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. "వరుసగా రెండోసారి స్పీకర్‌గా ఎన్నికైన మీకు (ఓం బిర్లా) లోక్‌సభ సభ్యులందరి తరఫున శుభాభినందనలు. గత కొన్ని దశాబ్దాలుగా సభాపతిగా పనిచేసిన వారంతా ఎలాంటి పోటీని ఎదుర్కోలేదు. మీరు ఎన్నికలో గెలిచి చరిత్ర సృష్టించారు. స్పీకర్ పదవి ఎంత కఠినమైందో మీకు బాగా తెలుసు. చాలా మంది లోక్‌సభ సభ్యులకు మీతో పరిచయం ఉంది. సభను సరైన దిశలో నడపడంలో స్పీకర్‌ది కీలక పాత్ర లోక్‌సభ చరిత్రలోనే స్వర్ణయుగానికి మీరు నేతృత్వం వహించారు. గత ఐదేళ్లలో స్పీకర్‌గా మీ పదవీకాలంలో సభ 91శాతం పనిచేసింది. పాతికేళ్లలోనే ఇది అత్యధికం కావడం విశేషం. కొవిడ్ సమయంలోనూ సభ సజావుగా సాగేలా చూశారు. సభా మర్యాదను కాపాడేందుకు కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. అనేక కీలక బిల్లును ఆమోదించారు. వచ్చే ఐదేళ్లూ సభ్యులందరికీ మార్గదర్శనం చేస్తారని విశ్వాసం ఉంది. కొత్త ఎంపీలకు మీరు స్ఫూర్తిగా నిలుస్తారు. మీ మధురమైన చిరునవ్వుతో సభ ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుంది" అని మోదీ ప్రశంసలు కురిపించారు.

### విపక్షాల గళాన్ని అనుమతించాలి: రాహుల్

అనంతరం లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడారు. "ఇండియా కూటమి తరఫున ఓం బిర్లాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. ఈ సభ భారతదేశ జనవాణిని వినిపించాలి. ప్రభుత్వానికి రాజకీయంగా బలం ఉండొచ్చు... కానీ విపక్షాలు ప్రజావాణికి ప్రాతినిధ్యం వహిస్తాయి.



సభ సజావుగా నడపడంలో ప్రతిపక్షం మీకు పూర్తి సహకారం అందిస్తుంది. ప్రజావాణిని బలంగా వినిపించేందుకు విపక్షాలకు అవకాశమిస్తారని ఆశిస్తున్నా. విపక్షం గొంతు నొక్కడం ద్వారా సభను నడపటం అప్రజాస్వామికం అవుతుంది. మాకు మాట్లాడే అవకాశం ఇస్తారని విశ్వాసంగా ఉన్నాం" అని రాహుల్ అన్నారు. పలువురు విపక్ష నేతలు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. స్పీకర్‌గా ఓం బిర్లా సభలో పక్షపాతం లేకుండా వ్యవహరించాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరారు.

### మోదీ, రాహుల్ షేక్‌హ్యాండ్

సభాపతిగా ఓం బిర్లా ఎన్నికైనట్లు ప్రొటెం స్పీకర్ ప్రకటించిన తర్వాత... ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ ఆయన వద్దకు వచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయనను స్పీకర్ కుర్చీలో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా మోదీ, రాహుల్ షేక్‌హ్యాండ్ ఇచ్చుకున్నారు.

## జులై ఒకటి నుండి కొత్త క్రిమినల్ చట్టాలు అమలు




ఢిల్లీ: కేంద్రం తీసుకువచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు జులై ఒకటి నుంచి అమలులోకి తీసుకువచ్చేందుకు హోంమంత్రిత్వ శాఖ సన్నాహాలు చేస్తున్నది. ఇందు కోసం 40లక్షల మంది క్షేత్రస్థాయి అధికారులకు శిక్షణ ఇచ్చింది. దాంతో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించబోతున్నది. కేంద్రం భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య పేరులతో కొత్త చట్టాలను తీసుకువచ్చింది. బ్రిటిష్ కాలంనాటి ఇండియన్ పీనల్ కోడ్ 1860, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 స్థానంలో జూలై నుంచి కొత్త చట్టాలు అమల్లోకి రాబోతున్నాయి. మూడు కొత్త చట్టాలపై 5.65 లక్షల మంది పోలీసులు, జైలు, ఫోరెన్సిక్, జ్యుడీషియల్, ప్రాసిక్యూషన్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. కొత్త క్రిమినల్ చట్టాలు దర్యాప్తు, విచారణ, కోర్టు విచారణలో సాంకేతికత నొక్కి చెప్పగా.. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రస్తుత క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్ అప్లికేషన్‌లో 23 సవరణలు చేసింది. దీని కింద ఇప్పుడు ప్రతి పోలీస్ స్టేషన్‌లో అన్ని కేసులు నమోదు చేసేందుకు అవకాశం ఉంటుంది. ఎన్‌సీఆర్‌బీ కొత్త వ్యవస్థ కోసం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సాంకేతిక సహాయాన్ని సైతం అందిస్తుంది. కొత్త క్రిమినల్ చట్టాల అమలులో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నిరంతరం సహాయం చేయడానికి ఇది 36 సహాయక బృందాలు, కాల్ సెంటర్‌లను ఏర్పాటు చేసింది. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సామర్థ్యం పెంపుదల కోసం శిక్షణా మాడ్యూల్స్‌ను రూపొందించింది. బ్యూరో 250 శిక్షణా కార్యక్రమాలు, వెబ్‌నార్స్, సెమినార్‌లను కూడా నిర్వహించింది, ఇందులో 40,317 మంది అధికారులు, సిబ్బంది శిక్షణ పొందారు.

## రాహుల్ గాంధీకి యూపీ కోర్టు సమన్లు



లక్నో: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి యూపీ కోర్టు బుధవారం సమన్లు జారీ చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై అభ్యంతర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై పరువు నష్టం కేసు నమోదైంది. ఈ కేసులో జూలై 2న తమ ఎదుట హాజరుకావాలని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు రాహుల్ గాంధీని కోరింది. కేసు తదుపరి విచారణ జూలై 2వ జరుగనున్నది. సుల్తాన్‌పూర్ జిల్లా సహకార బ్యాంకు మాజీ చైర్మన్, బీజేపీ నేత విజయ్ మిశ్రా అగస్టు 4, 2018లో రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు వేశారు. జూలై 15న కర్ణాటక రాజధాని బెంగళూరులో హోంమంత్రి అమిత్‌షాపై రాహుల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. 2018తో పాటు గతేడాది నవంబర్ 27న కోర్టు కాంగ్రెస్ నేతను విచారణకు పిలిచింది. ఫిబ్రవరి 20న రాహుల్ గాంధీ కోర్టుకు హాజరై బెయిల్‌ను పొందారు. అయితే, అప్పటి నుంచి ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసే ప్రక్రియ పెండింగ్‌లో ఉన్నది. అయితే, ఈ నెల 7న కొత్వాలి నగర్‌కు చెందిన రామ్ ప్రతాప్ అనే వ్యక్తి ఈ కేసులో తనను పార్టీగా మార్చాలని కోర్టును కోరారు. అయితే, దీన్ని బీజేపీ నేత విజయ్ మిశ్రా తరపు న్యాయవాది సంతోష్ పాండే వ్యతిరేకించారు. కేసును జాప్యం చేసేందుకు పిటిషన్ దాఖలు చేశారని ఆరోపించారు. అయితే, పిటిషన్ కోర్టు తిరస్కరించింది. వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు రాహుల్ గాంధీకి సమన్లు పంపాలని కోర్టు ఆదేశించింది. విచారణను జూలై 2వ తేదీకి వాయిదా వేసింది.

## పఠాన్‌కోట్ వద్ద టెన్షన్.. టెన్షన్...
## ఆయుధాలతో తిరుగుతున్న ఉగ్రవాదులు

శ్రీనగర్: భారత వాయుసేన కీలక స్థావరం ఉన్న పఠాన్ కోట్ జిల్లాలో భారీ ఆయుధాలతో ఇద్దరు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్లు భద్రతా దళాలు గుర్తించాయి. దీంతో బుధవారం జిల్లాలో హైఅలర్ట్ ప్రకటించారు. పలు గ్రామాల్లో దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. బోర్డర్ రేంజి డీఐజీ రాకేశ్ కుశాల్ మాట్లాడుతూ గత రాత్రి అనుమానాస్పద కదలికలను గుర్తించినట్లు పేర్కొన్నారు. దీంతో ఆ ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టినట్లు తెలిపారు. ఇప్పటికే బీఎస్ఎఫ్ సహా అన్ని సెక్యూరిటీ ఏజెన్సీలకు అలర్ట్‌లు జారీ చేశామన్నారు. పఠాన్‌కోట్ ఎస్ఎస్‌పీ సుహైల్ ఖాసీం మిర్ ఈ వివరాలను వెల్లడిస్తూ... "ఇద్దరు సాయుధులు కోట్ భట్టియాన్ గ్రామ పరిసరాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించాం. ఈ ప్రాంతం జమ్మూ కశ్మీర్‌లోని కథువా జిల్లాతో సరిహద్దులు పంచుకొంటోంది. ఈ అనుమానితులే కథువాలోని కోట్ పన్నూలో కూడా సంచరించినట్లు తెలిసింది" అని వెల్లడించారు. ఈ నెల 12వ తేదీన పాక్ నుంచి కథువా జిల్లా సుక్‌పాల్ గ్రామంలోకి చొరబడిన ఇద్దరు అనుమానితులను భద్రతా దళాలు కాల్చిచంపాయి.

### గతంలో వాయుసేన స్థావరంపై దాడి

2018 జనవరిలో పఠాన్‌కోట్‌లోని వాయుసేన స్థావరంపై ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. అప్పట్లో కూడా వారు తొలుత వీధుల్లో తిరుగుతూ వాహనాలను హైజాక్ చేసి ఎయిర్‌ఫోర్స్ బేస్‌లోకి ప్రవేశించారు. అ తర్వాత అక్కడే భారీగా పెరిగిన గడ్డిలో నక్కారు. తెల్లవారుజామున సిబ్బంది క్వార్టర్స్‌లోకి ప్రవేశించి దాడి చేసి పలువురి ప్రాణాలను బలిగొన్న విషయం తెలిసిందే. వీరిని పూర్తిస్థాయిలో మట్టుబెట్టడానికి కొన్ని రోజులు వాయుసేన, ఇతర భద్రతా దళాలు శ్రమించాల్సి వచ్చింది. నాడు ఎయిర్‌ఫోర్స్ కీలక ఆయుధ సంపత్తికి ఎటువంటి నష్టం జరగకపోవడమే పెద్ద ఊరట.

## ఉక్రెయిన్‌కు మద్దతుగా అమెరికా కీలక నిర్ణయం?

రష్యాకు తప్పని ఇబ్బందులు



వాషింగ్టన్: ఉక్రెయిన్‌కు సాయంగా అమెరికా కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. కీవ్‌కు మద్దతుగా అమెరికా ఆయుధ కంపెనీలను తరలించేందుకు బైడెన్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా సన్నాహాలు చేస్తోంది. దీంతో ఇప్పటివరకు అమల్లో ఉన్న అప్రకటిత నిషేధాన్ని తొలగించనున్నట్లు సీఎన్ఎన్ కథనంలో పేర్కొంది. ఉక్రెయిన్ పాలసీకి సంబంధించి అమెరికా ప్రభుత్వం తీసుకొన్న అత్యంత కీలక నిర్ణయాల్లో ఇది కూడా ఒకటిగా నిలవనుంది. రష్యా సైన్యంపై కీవ్ అధిపత్యం సాధించేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడు తుందని భావిస్తోంది. ఈ ప్రతిపాదనకు ఒక్కసారి ఆమోదముద్ర పడితే... ఈ ఏడాదే అమల్లోకి రావచ్చు. దీంతో పెంటగాన్‌లోని పలు అమెరికా కంపెనీలు ఉక్రెయిన్ సైన్యానికి మద్దతుగా అక్కడ పని చేసేందుకు అనుమతి ఇవ్వనుంది. దెబ్బతిన్న ఉక్రెయిన్ అయుధ వ్యవస్థల మరమ్మతులు, నిర్వహణను వేగవంతం చేసే అవకాశం ఈ నిర్ణయంతో లభిస్తుంది. 'దాదాపు రెండేళ్లుగా బైడెన్ సర్కారు. అమెరికా జాతీయులను, సైనికులను ఉక్రెయిన్ సరిహద్దుల్లోకి పంపించేందుకు తటపటాయిస్తోంది. అంతేకాదు... తమతో అమెరికా మిలటరీ నేరుగా 'తలపడిందన్న భావన రష్యా వారికి కలగకూడదని ఇన్నాళ్లూ వేచి చూసింది. ముఖ్యంగా విదేశాంగశాఖ కూడా ఈ విషయంలో విముఖంగానే ఉంది. దీంతో ఇన్నాళ్లు అమెరికా ఇచ్చిన ఆయుధ వ్యవస్థలు దెబ్బతిన్న సందర్భాల్లోను వాటిని పోలాండ్, రొమానియా, లేదా సమీపంలోని ఇతర నాటో దేశాలకు తరలించాల్సి రావడంతో తీవ్ర జాప్యం చోటుచేసుకొంటోంది. ఇక అమెరికా దళాలు వీటి రిపేర్లకు ఉక్రెయిన్ సేనకు వీడియో కాల్స్ లేదా సెక్యూర్ ఫోన్ల ద్వారానే సాయం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో రష్యా దళాలు క్రమంగా ముందుకుసాగడం... ఉక్రెయిన్‌కు అందాల్సిన నిధులను కాంగ్రెస్‌లో చాలాకాలం నిలిపేయడం వంటి సమస్యలు మొదలయ్యాయి. దీంతో ప్రభుత్వ నిధులతో పనిచేసే కాంట్రాక్టర్లను అక్కడకు పంపి ఆయుధాల మరమ్మతులు చేపట్టాలని భావిస్తున్నారు. దీనికి ఈ ఏడాది చివర్లో అమెరికా ఎఫ్-18 కీవ్‌కు చేరనుండటంతో వాటి నిర్వహణకు కూడా ఈ సిబ్బంది ఉపయోగపడనున్నారు. తమ ఆయుధాలతో రష్యా భూబాగంపై కీవ్ దాడులు చేయవచ్చని మే నెలలో బైడెన్ సర్కారు అనుమతి ఇచ్చింది. ఆ తర్వాత నెల రోజుల్లోనే మిలటరీ కాంట్రాక్టర్లను పంపే ప్రతిపాదనను పరిశీలించడం గమనార్హం. దీనిపై అమెరికా అధికారులు మాట్లాడుతూ ముందే స్పందించడం తొందరపాటవుతుందన్నారు.